ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 మంగళవారం 1 జూలై 2025 సంపుటి: 01, సంచిక : 54
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## తగ్గుతున్న బంగారం ధరలు

కొన్ని రోజుల క్రితంతో పోలిస్తే బంగారం ధరలు కాస్త ఊరటనిస్తున్నాయి.. ఇటీవల లక్ష మార్క్ దాటి పరుగులు పెట్టిన పసిడి ధర వెనక్కి తగ్గుతూ వస్తోంది.. ఇరాన్– ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణగడం.. డిమాండ్ తగ్గడంతో అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు క్రమంగా దిగివస్తున్నాయి. పసిడి ప్రియులకు గుడ్ న్యూస్.. కొన్ని రోజుల క్రితంతో పోలిస్తే బంగారం ధరలు కాస్త ఊరటనిస్తున్నాయి.. ఇటీవల లక్ష మార్క్ దాటి పరుగులు పెట్టిన పసిడి ధర వెనక్కి తగ్గుతూ వస్తోంది.. ఇరాన్– ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణగడం.. డిమాండ్ తగ్గడంతో అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు క్రమంగా దిగివస్తున్నాయి. కొన్ని రోజులక్రితం లక్షా రెండు వేలకు పైగా పెరిగిన తులం బంగారం ధర.. ఇప్పుడు 97 వేలకు తగ్గింది..


విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news


# మొబైల్ అంగన్‌వాడీలు

## సంక్షేమ శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



- మురికివాడలు, వలస కార్మికులుండే ప్రాంతాల్లో ఏర్పాటు
- అక్కడి పిల్లలకు నిర్దేశిత సమయంలో పౌష్టికాహారం
- తెలంగాణ అంగన్‌వాడీలు దేశానికే రోల్‌మోడల్ కావాలి
- పౌష్టికాహారం, బోధనలో అగ్రగామిలా ఉండేలా కార్యాచరణ
- భవనాల నిర్మాణంలో అధునాతన సాంకేతికత వినియోగం
- పిల్లలు పట్టించుకోని వృద్ధులకు అండగా నిలవాలి

**సూర్య న్యూస్ హైదరాబాద్**

మురికివాడలు, వలస కార్మికులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని పిల్లల కోసం మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్దేశిత సమయంలో అక్కడి పిల్లలకు ఆయా వాహనాల ద్వారా పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. విశ్రాంత ఉద్యోగులు, ఐటీ ఉద్యోగులు ఆయా పిల్లలకు బోధన చేసేందుకు ఆసక్తి చూపితే.. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. తెలంగాణ అంగన్‌వాడీలు దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచేలా తీర్చిదిద్దాలన్నారు. అంగన్‌వాడీలకు వచ్చే పిల్లలకు పౌష్టికాహారం అందించడంతోపాటు ఐదేళ్ల వరకు వారికి పూర్వ ప్రాథమిక విద్యనందించి నేరుగా ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లేలా చూడాలని నిర్దేశించారు. సోమవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, దివ్యాంగులు, వయోవృద్ధులు, - మిగతా2లో



## ఒకరు చెబితే నిర్ణయం తీసుకునే పార్టీ బీజేపీ కాదు

- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్
- బీజేపీపై దుష్ప్రచారం చేసే వాళ్లపై కఠిన చర్యలుంటాయ్
- బీసీకి అధ్యక్ష పదవి గురించి అడిగే నైతిక హక్కు బీఆర్‌ఎస్‌కు లేదు
- దళితుడికి సీఎం ఇస్తానని మాట తప్పిన బీఆర్ఎస్ కు బీజేపీకి గురించి మాట్లాడే హక్కు లేదు
- చేతనైతే కేసీఆర్ తప్పుకుని బీసీకి బీఆర్ఎస్ అధ్యక్ష పదవి ఇచ్చే దమ్ముందా
- బీసీకి అధ్యక్ష పదవి గురించి అడిగే నైతిక హక్కు బీఆర్‌ఎస్‌కు లేదు,

## సీనియర్ సిటిజన్లు, 15 ఏళ్ల లోపు పిల్లలకు ప్రశాంత్ కిషోర్ వరాలు



- 15 ఏళ్ల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూళ్లలో ఉచిత విద్య అందిస్తాం
- 2025 డిసెంబర్ నుంచే ఈ హామీలు అమలు చేస్తామన్నారు.
- 60 శాతానికి పైగా ప్రజలు మార్పు కోరుతున్నారు
- జన్ సురాజ్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టే అవకాశం

# తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు!



- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు అనే సస్పెన్స్‌కు తెర
- మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు పేరు ఖరారు
- అధ్యక్ష ఎన్నికకు పెద్దగా పోటీ లేకుండానే.. అందరి సమ్మతితో ఎన్నిక జరిపే విధంగా హైకమాండ్ ఈ నిర్ణయం
- రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించిన అంశంపై పార్టీ నాయకత్వం ఇప్పటికే సన్నాహక సమావేశం

**సూర్య న్యూస్ హైదరాబాద్**

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు అనే సస్పెన్స్‌కు తెరపడినట్టు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు పేరు బీజేపీ అధిష్టానం ఖరారు చేసినట్టు సమాచారం. ఈ మేరకు సోమవారం ఉదయం హైకమాండ్ నుంచి ఆయనకు ఫోన్ వచ్చినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం రెండు గంటలకు రామచందర్ రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. అధ్యక్ష ఎన్నికకు పెద్దగా పోటీ లేకుండానే.. అందరి సమ్మతితో ఎన్నిక జరిపే విధంగా హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు.. తెలంగాణలో బీజేపీలోని కీలక నేతలకు హైకమాండ్ నుంచి ఫోన్లు వచ్చినట్టు తెలుస్తోంది. ఉదయం 11 గంటలకు అధికారికంగా అధ్యక్ష అభ్యర్థికి సమాచారం ఇస్తామన్న హైకమాండ్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అందరూ అందుబాటులో ఉండాలంటూ పలువురు నేతలకు సమాచారం ఇచ్చారు. దీంతో, సదరు నేతలంతా 11 గంటలకు వచ్చే కాల్ కోసం ఎదురు చూస్తున్నట్టు సమాచారం. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు సోమవారం - మిగతా3లో



## ప్రధానితో గవర్నర్ భేటీ

**సూర్య దిల్లీ**

ప్రధాని నరేంద్ర మోదీతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సోమవారం దిల్లీలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతోపాటు, విభిన్న అంశాలపై వారు చర్చించినట్లు తెలిసింది. గత ఏడాది గవర్నర్ల సదస్సు సందర్భంగా ఆగస్టు 4న ప్రధాని మోదీని కలిసిన గవర్నర్ మళ్లీ అధికారికంగా ఇప్పుడే ఆయనతో సమావేశమయ్యారు. అంతకు ముందు దిల్లీలోని తెలంగాణ భవన్‌లో సింహవాహిని - మిగతా2లో




## 5 దేశాలు.. 8 రోజులు..

- ప్రధాని మోదీ విదేశీ పర్యటన ఇలా!
- జులై 2 నుంచి ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాల్లో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖలోని ఆర్థిక సంబంధాల కార్యదర్శి దమ్ము రవి వెల్లడి
- ఐదు దేశాల పర్యటనలో భాగంగా తొలుత జులై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారు
- ఈ సందర్భంగా ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు

# బతుకులు బుగ్గి

## 16 మంది కార్మికులు, ఉద్యోగులు దుర్మరణం!









- ఫార్మా పరిశ్రమలో భారీ పేలుడు,, 36 మందికి కాలిన గాయాలు..
- పలువురి పరిస్థితి విషమం.. కుప్పకూలిన భవనాలు..
- శిథిలాల కింద మరికొందరు.. మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- సంగారెడ్డి జిల్లాలోని సిగాచీ కంపెనీలో రియాక్టర్ పేలడంతో ప్రమాదం

**సూర్య**

ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరున్న పాశమైలారంలోని సిగాచి అనే ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో సోమవారం భారీ పేలుడు సంభవించింది. కంపెనీలోని రియాక్టర్ పేలిపోగా దాని తీవ్రతకు మూడంతస్తుల భవనాలు రెండు కుప్పకూలిపోయాయి. పరిశ్రమ పైకప్పు, రేకులు, ఇతర యంత్ర భాగాలు ఎగిరి వంద మీటర్ల దూరంలో పడ్డాయి. యంత్రాల భాగాలు - మిగతా2లో

# బతుకులు బుగ్గి



-మొదటిపేజీ తరువాయి

చెల్లాచెదురయ్యాయి. భారీగా అగ్నికీలలు ఎగసిపడ్డాయి. ఆ ప్రదేశమంతా దట్టమైన పొగ అలుముకుంది. ఆ సమయంలో అక్కడ పని చేస్తున్న 100 మందికి పైగా కార్మికులు, ఉద్యోగులు పేలుడు ధాటికి చెల్లాచెదురుగా పడిపోయారు. శరీరాలు ఛిద్రమైపోయాయి. 10 మంది అక్కడికక్కడే సజీవ దహనం కాగా ఇద్దరు ఆస్పత్రుల్లో మృతి చెందినట్లు తెలుస్తోంది. మొత్తం 16 మంది మరణించినట్లు అనధికారిక సమాచారంకాగా, మంత్రులు దామోదర, వివేక్ మాత్రం 12 మంది మరణించినట్లు ప్రకటించారు. మృతదేహాలను గుర్తించలేని పరిస్థితి నెలకొంది. సుమారు 36 మంది గాయపడ్డారు. 20 మందికి పైగా కార్మికులకు 80 శాతానికి పైగా కాలిన గాయాలయ్యాయి.

వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. క్షతగాత్రులను సమీపంలో ఉన్న పటాన్‌చెరు, చందానగర్, మదీనాగూడ, మియాపూర్‌లలోని పలు ప్రైవేటు ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. భవనాల శిథిలాల కింద మరింత మంది కార్మికులు, ఉద్యోగులు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. పరిశ్రమ ఆవరణలో భీతావహ వాతావరణం నెలకొంది. ఘటనా స్థలాన్ని మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, పోలీసు ఉన్నతాధికారులు, ఇతర అధికారులు సందర్శించారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఘోర దుర్ఘటనపై ప్రధాని మోదీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తదితర ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు.

**బ్లోయర్ పేలి.. రియాక్టర్‌కు అంటుకుని..**

మందుల తయారీకి సంబంధించిన ఈ పరిశ్రమలో కన్సిస్టెన్స్ మైక్రోస్టెల్లయిన్ సెల్యులర్ పౌడర్‌ను ఉ త్పత్తి చేస్తారు. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం.. ఉదయం 9.10 గంటల ప్రాంతంలో మొత్తం 111 మంది కార్మికులు, ఉద్యోగులు విధుల్లో ఉన్నారు. అంతా పనిలో నిమగ్నమై ఉండగా తొలుత హెయిర్ బ్లోయర్ పేలింది. దీంతో ఎగసిన మంటలు సమీపంలో ఉన్న రియాక్టర్‌కు అంటుకోవడంతో చెవులు చిల్లులు పడిపోయేంత శబ్దంతో భారీ పేలుడు సంభవించింది. భూమి కంపించినట్టు అయ్యింది. కొందరు కార్మికులు వెంటనే బయటకు పరుగులు తీసి ప్రాణాలు కాపాడుకున్నారు.

**మృతుల్లో యాజమాన్య ప్రతినిధి?**

మృతులు, గాయపడిన వారిలో ఎక్కువగా ఒడిశా, బిహార్, యూపీ వాళ్లే ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. మరణించిన వారిలో ఫ్యాక్టరీ యాజమాన్యానికి చెందిన గోవన్ అనే వ్యక్తి కూడా ఉన్నారని అధికారవర్గాలు వెల్లడించాయి. ఆయన ఫ్యాక్టరీలోకి వచ్చిన కొద్ది సేపటికే ఈ పేలుడు సంభవించిందని తెలిపాయి.

**అర్ధరాత్రి వరకు కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్**

సిగాచి పరిశ్రమ భవనాల శిథిలాల కింద కార్మికులు చిక్కుకుపోయి ఉంటారనే అంచనాతో ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. హైడ్రా, అగ్నిమాపక సిబ్బంది కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. భారీ కట్టర్లు, క్రేన్‌లు, హిటాచీలతో శిథిలాల తొలగింపును చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం కురిసిన చిన్న పాటి వర్షం సహాయక చర్యలకు కొంత అంతరా యం కలిగించింది. అయితే రెస్క్యూ ఆపరేషన్ అర్ధరాత్రి వరకు కొనసాగింది. మంగళవారం కూడా శిథిలాల తొలగింపు చర్యలు కొనసాగనున్నాయి.

**మిన్నంటిన రోదనలు.. ఆందోళన**

కార్మికుల కుటుంబసభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో పరిశ్రమ వద్దకు చేరుకున్నారు. విధులకు హాజరై ఆచూకీ లేకుండా పోయిన వారి కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. తమ వారి ఆచూకీ అధికారులను ఆరా తీశారు. వారి నుంచి సరైన స్పందన లేకపోవడంతో ఆందోళనకు దిగారు. పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. మంత్రి దామోదర రాజనర్సింహ నాలుగు గంటల పాటు అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారు. కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్‌కు పలు సూచనలిచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని పరిశ్రమల శాఖ ఫైర్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. ఎయిర్ ఫైర్ సిస్టమ్‌లో ప్రెషర్ వల్లే సిగాచీ పరిశ్రమలో ప్రమాదం చోటు చేసుకుందని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ స్పష్టం చేశారు. ఇప్పటికే పరిశ్రమల శాఖ అధికారులు దీనిపై విచారణ ప్రారంభించారని తెలిపారు. ప్రభుత్వం తరపున మెరుగైన ఎక్స్‌గ్రేషియా అందించేందుకు కృషి చేస్తామన్నారు.

**రాజకీయం చేయొద్దు: మంత్రులు**

పేలుడు ఘటనలో గాయపడిన వారిలో హేమ సుందర్, ధర్మరాజ్ ప్రసాద్, రాజేష్ కుమార్ చౌదరి, కమలేష్ ముఖియా, చందన్‌కుమార్ నాయక్, నగ్నజిత్, అభిషేక్ కుమార్, అజిత్ తివారి, సంజయ్‌కుమార్, యశ్వంత్ కుమార్, ధన్‌వీర్ కుమార్, సంజయ్ ముఖియా, రాజశేఖర్‌రెడ్డి, దేవనంద్, గణేష్ కుమార్, సంజయ్‌కుమార్ యాదవ్, నీలాంబర్ బట్రా, సమీర్, అమర్జిత్, అర్జున్‌కుమార్, అజిమ్ అన్సారీలను మియాపూర్ మదీనాగూడలోని ప్రణామ్ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఇక్కడ చికిత్స పొందుతూ అభిషేక్ కుమార్, అజిత్ తివారి మృతి చెందారు. ముగ్గురు కార్మికుల పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రివర్గాలు వెల్లడించాయి. ఆస్పత్రిలో ఉన్నవారిని మంత్రులు దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. దీనిపై ఎవరూ ఎలాంటి రాజకీయం చేయవద్దని కోరారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఇందుకు అయ్యే ఖర్చు ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు.

**సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం..**

సిగాచీ పరిశ్రమలో ప్రమాదం నేపథ్యంలో బాధిత కుటుంబాలకు సహాయం కోసం సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. తక్షణ సహాయం కోసం సంబంధిత వ్యక్తులు 08455%-%276155 నంబర్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు.

**నేడు సీఎం సందర్శన**

సిగాచి పరిశ్రమను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ఉదయం 10 గంటలకు సందర్శించనున్నారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించనున్నారు. అక్కడి కార్మికులతో మాట్లాడనున్నారు. సహాయక చర్యలను కూడా పరిశీలిస్తారు.

కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి: కేసీఆర్

సిగాచి పరిశ్రమ ప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడంపై బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. ప్రమాదానికి కారణాలపై విచారణ జరిపించాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని, చనిపోయిన కార్మికులు, ఉద్యోగుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఇలావుండగా పాశమైలారం పరిశ్రమలో రియాక్టర్ పేలుడు అత్యంత విషాదకరమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పలువురు కార్మికులు చనిపోయారన్న వార్త తనను తీవ్రంగా కలచి వేసిందని అన్నారు.

**రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధాని**

సంగారెడ్డి జిల్లాలో సంభవించిన పేలుడు ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రధాని తక్షణ ఆర్థిక సాయం ప్రకటించారు. ప్రధానమంత్రి జాతీయ ఉపశమన నిధి (పీఎంఎన్‌ఆర్‌ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు చొప్పున, గాయపడ్డ వారికి రూ.50 వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. 'ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నా. తమకు ప్రియమైన వారిని కోల్పోయిన వారికి సంతాపం తెలియజేస్తున్నా. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా..' అని మోదీ పేర్కొన్నారు.

'ఈ ఘోర ప్రమాదం గురించి విని చాలా బాధ కలిగింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు తక్షణ సహాయ, రక్షణ చర్యలు చేపడుతున్నారు..' అని రాహుల్ పేర్కొన్నారు. 'ఈ ఘోర ప్రమాదంలో అమూల్యమైన ప్రాణాలు పోవడం ఎంతో దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు నా హృదయపూర్వక సంతాపం..' అని ఖర్గే అన్నారు.

**సీఎం రేవంత్ దిగ్భ్రాంతి.. ప్రమాదంపై ఆరా**

పాశమైలారం పారిశ్రామికవాడలో జరిగిన ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తక్షణ సహాయక చర్యలకు ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్‌ను అడిగి తెలుసుకున్నారు. డీజీపీ జితేందర్, సీఎస్ రామకృష్ణారావుతో సమీక్షించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆదేశించారు.

సహాయక చర్యలను నిరంతరాయంగా కొనసాగించేందుకు, వాటిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వం తరపున సీఎస్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. డిజాస్టర్‌మేనేజ్‌మెంట్‌స్పెషల్ సీఎస్, కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఆరోగ్య శాఖ కార్యదర్శి, ఫైర్‌సర్వీసెస్‌అడిషనల్‌డీజీని సభ్యులుగా నియమించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను సిఫారసు చేసే బాధ్యతను కమిటీకి అప్పగించారు.

# ఒకరు చెబితే నిర్ణయం తీసుకునే పార్టీ బీజేపీ కాదు

హైదరాబాద్

ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వమున్న పార్టీ బీజేపీ. దేశంలో, అనేక రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీ. సిద్ధాంతం కోసం కమిట్ మెంట్ తో పనిచేసే లక్షలాది కట్టర్ కార్యకర్తలున్న పార్టీ బీజేపీ. అంత గొప్ప చరిత్ర కలిగిన బీజేపీ ఒకరు చెబితేనే, ఇంకొకరు ఒత్తిడి తెస్తేనో తలొగ్గి నిర్ణయం తీసుకునే పార్టీ బీజేపీ కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి, అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రామచంద్రరావు పేరును బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఖరారు చేయడం వెనుక చంద్రబాబు కీలక పాత్ర పోషించారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ పైవిధంగా స్పందించారు. ఇది కావాలని కొంతమంది చేస్తున్న దుష్ప్రచారమన్నారు. అట్లాంటి వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. బీజేపీలోనూ కొందరు ఇలాంటి ప్రచారమే చేస్తున్నారంటూ మీడియా ప్రస్తావించగా, బీజేపీలో అట్లాంటివి జరగవు. ఇట్లాంటి పోకడలను ఇప్పుడే చూస్తున్నా ఇది కరెక్ట్ కాదు. బండి సంజయ్ ఉంటేనే పార్టీ ఉన్నట్లు, లేకపోతే పార్టీయే లేనట్లు అనుకుంటే అంతకంటే మూర్ఖత్వం ఇంకోటి లేదు. ఎవరు లేకపోయినా పార్టీ నడుస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి అని స్పష్టం చేశారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం నామినేషన్లు స్వీకరిస్తున్న నేపథ్యంలో బండి సంజయ్ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసిన బండి సంజయ్ ను ఈ అంశంతోపాటు మీడియా అడిగిన పలు ప్రశ్నలకు బండి సంజయ్ కుండ బద్దలు కొట్టినట్లుగా సమాధానమిచ్చారు. ఏమన్నారంటే..

**రాష్ట్ర అధ్యక్ష పదవిపై**

జాతీయ నాయకత్వం ఇంకా రాష్ట్ర అధ్యక్షుడి పేరును ప్రకటించలేదు. పదవి కోసం ఎవరైనా నామినేషన్ వేసే అవకాశముంది. అధ్యక్షుడు కావాలని కోరుకోవడంలో కూడా తప్పులేదు. కానీ అన్ని విషయాలను పరిగణలోకి తీసుకుని పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుంది. దానికి కట్టుబడి ఉండాల్సిన బాధ్యత కమిట్ మెంట్ తో పనిచేసే ప్రతి కార్యకర్తపై ఉంది. ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలో హైకమాండ్ నిర్ణయిస్తది. అధ్యక్ష పదవి రానంత మాత్రాన మిగితా వాళ్లు డమ్మీ అనుకోవడం కూడా సరికాదు.

అవన్నీ ఫాల్త్ మాటలు. సోషల్ మీడియాలో కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ మధ్య ఇట్లాంటి కొత్త పోకడలు కన్పిస్తున్నాయి. ఇది కరెక్ట్ కాదు. చంద్రబాబు చెబితే వినే పార్టీ బీజేపీ కాదు. ప్రపంచంలో అత్యధిక సభ్యత్వమున్న పార్టీ. దేశంలో, అనేక రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీ. నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసే కట్టర్ కార్యకర్తలున్న పార్టీ బీజేపీ. ఎవరైనా పార్టీకి వ్యతిరేకంగా, పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి వ్యతిరేకంగా మీడియా, సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే హైకమాండ్ సీరియస్ గా చర్యలు తీసుకుంటుంది. బండి సంజయ్ ఉంటేనే పార్టీ ఉన్నట్లు. లేకపోతే పార్టీయే లేనట్లు అనుకుంటే అంతకంటే మూర్ఖత్వం ఇంకోటి లేదు. ఎవరు లేకపోయినా పార్టీ నడుస్తుంది.

డమ్మీ అని ప్రచారం చేస్తే చర్యలు తప్పవ్ మోదీ నాయకత్వంలో బీజేపీ కచ్చితంగా తెలంగాణ అధికారంలోకి రావడం తథ్యం. కట్టర్ కార్యకర్తలంతా అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటారు. అంతే తప్ప ఆయన డమ్మీ ఈయన డమ్మీ అని దుష్ప్రచారం చేస్తే ఎవరూ పట్టించుకోరు.

అంతేందుకు బీసీకి ఎందుకు ఇవ్వలేదని అడుగుతున్న బీఆర్ఎస్ ను అడుగుతున్నా కేసీఆర్ దిగి బీసీకి బీఆర్ఎస్ అధ్యక్ష పదవి ఇచ్చే దమ్ముందా? దళితుడికి సీఎం ఇస్తా, లేకుంటే తల నరక్కుంటానని హామీ ఇచ్చి మాట తప్పిన నాయకుడు కేసీఆర్. బీజేపీ భాజాప్తా ఒక్కటే మాట చెప్పింది. అధికారంలోకి వస్తే బీసీ నాయకుడే సీఎం అవుతారని స్పష్టం చేశారు. పార్టీ నాయకత్వం ఆ విషయం చూసుకుంటుంది. కానీ పార్టీ వేరు, ప్రభుత్వం వేరు కదా? పార్టీ బలోపేతం కోసం అనేక రకాలుగా ఆలోచించి నాయకత్వం నిర్ణయం తీసుకుంటుంది. బీసీల్లో నాకు కేంద్ర పదవి ఇవ్వలేదా, లక్షణ్ కు ఇవ్వలేదా, దత్తాత్రేయకు ఇవ్వలేదా? దళితుడైన బంగారు లక్షణ్ కు పదవి ఇవ్వలేదా? దళితుడికి సీఎం ఇస్తానని మాట తప్పి వేల కోట్లు దోచుకున్న పార్టీ బీఆర్ఎస్.

# మొబైల్ అంగన్‌వాడీలు



-మొదటిపేజీ తరువాయి

ట్రాన్స్‌జెండర్ల సాధికారిత శాఖలపై ముఖ్యమంత్రి తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. అంగన్‌వాడీలకు నూతన భవనాల నిర్మాణం అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలని, పిల్లల అవసరాలకు తగినట్లు కంటైనర్లతో డిజైన్ చేయించే అంశాన్ని అధ్యయనం చేయించాలని సూచించారు. సోలార్ ప్లేట్లు, బ్యాటరీ బ్యాక్‌పతో కంటైనర్ అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేస్తే తక్కువ వ్యయం, ఎక్కువ సౌకర్యం ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో ఉన్న కంటైనర్ కేంద్రాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

**పౌష్టికాహారం అందజేతలో ఎన్జీవోల సేవలు**

అంగన్‌వాడీ కేంద్రాల్లోని ప్రతి చిన్నారికీ పౌష్టికాహారం అందించాలని, ఇందుకు ఎన్జీవోల సేవలు వినియోగించుకోవాలని సీఎం సూచించారు. బాలామృతం ప్లస్‌ను పెద్ద మొత్తంలో ఇచ్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. కర్ణాటకలో జొన్న రొట్టెలను వినియోగిస్తున్నారని, పౌష్టికాహార నిపుణులతో చర్చించి వాటిని మహిళా సంఘాలతో పిల్లలకు అందించే అంశంపైనా దృష్టి సారించాలని అన్నారు. తెలంగాణ ఫుడ్స్, విజయా డెయిరీ ఉత్పత్తులను అంగన్‌వాడీలకు అందేలా చూడాలన్నారు. అంగన్‌వాడీల పర్యవేక్షణ, నిర్వహణ, పౌష్టికాహారం అందజేతపై వంద రోజుల కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంక్షేమం విషయంలో అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు కలిసే పని చేయాలన్నారు. ఇక అనాథ పిల్లలకు పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశం కల్పిస్తున్నారని, అదే సమయంలో ఏటీసీల్లోనూ వాళ్లకు ప్రవేశాలు కల్పించాలని నిర్దేశించారు. మన పిల్లలను సింగపూర్‌లోని నైపుణ్య శిక్షణ కేంద్రాలకు పంపే ఒప్పందం చేసుకున్నామని, అక్కడికి పంపే వారిలో అనాథ పిల్లలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఉద్యోగాలు చేస్తున్న పలువురు.. తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని, అలాంటి వృద్ధులకు ప్రభుత్వం అండగా నిలవాల్సి ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల వేతనాల నుంచి నేరుగా వారితల్లిదండ్రులకు ఖాతాలకు 10–15 శాతం జమ అయ్యే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఈ అంశంపై నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.తెలంగాణ రైజింగ్–2047 డాక్యుమెంట్‌లో చిన్నారులు, మహిళలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై విధానాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. దివ్యాంగుల వివాహాలు, వివిధ పథకాల్లో వారికి ప్రోత్సాహకాలు కల్పించే విషయంపై వచ్చే క్యాబినెట్ సమావేశం నాటికి నివేదిక సమర్పించాలని నిర్దేశించారు. ట్రాన్స్‌జెండర్లకు ప్రస్తుతం ట్రాఫిక్ విభాగంలో అవకాశం కల్పించామని, వారి సేవలను ఇతర శాఖ ల్లోనూ వినియోగించుకునేలా చూడాలన్నారు.

# 5 దేశాలు.. 8 రోజులు..

ప్రధాని నరేంద్ర మోదీ ఎనిమిది రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించనున్నారు. జులై 2 నుంచి ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాల్లో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖలోని ఆర్థిక సంబంధాల కార్యదర్శి దమ్ము రవి వెల్లడించారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా తొలుత జూలై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారన్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమీక్షించి.. ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారంపై భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఉన్న అవకాశాలపై నేతలిద్దరూ చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్తున్న ప్రధాని.. ఈ నేపథ్యంలో గ్లోబల్ సౌత్‌లోని పలు కీలక దేశాలతో భారత్ సంబంధాలను విస్తరించడమే లక్ష్యంగా తన పర్యటన కొనసాగించనున్నారు. దీంతో గత 11 ఏళ్లలో మోదీ అత్యంత సుదీర్ఘమైన దౌత్య పర్యటనల్లో ఇదీ ఒకటి కానుంది. జులై 9 వరకు కొనసాగే ఎనిమిది రోజుల పర్యటనలో ప్రధాని రెండు ఖండాలను కవర్ చేయనున్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒకేసారి ఐదు దేశాల్లో పర్యటించడం ఇది రెండోసారి. 2016లో ఆయన అమెరికా, మెక్సికో, స్విట్జర్లాండ్, ఆఫ్గానిస్థాన్, ఖతార్‌లో ఒకేసారి పర్యటించారు. అలాగే, 2015 జులైలో ఆయన ఎనిమిది రోజుల పాటు ఆరు దేశాల్లో పర్యటించారు.



ఆ సమయంలో రష్యాతో పాటు మధ్య ఆసియా దేశాల్లో మోదీ పర్యటన కొనసాగింది. ఇకపోతే.. ఈసారి జరగనున్న సుదీర్ఘ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ తొలుత జులై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఘనాలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. ఈ పర్యటన సందర్భంగా మోదీ.. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమీక్షించనున్నారు. ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారం తదితర అంశాలపై ఆ దేశాధ్యక్షుడితో చర్చిస్తారని విదేశాంగ శాఖ తెలిపింది. అనంతరం ప్రధాని ట్రినిడాడ్ అండ్ టొబాగొలలో జులై 3, 4 తేదీల్లో పర్యటించనున్నారు. 1999 తర్వాత ఈ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి. అనంతరం జులై 4న అర్జెంటీనాకు వెళ్లనున్న ప్రధాని మోదీ.. 5వ తేదీ వరకు అక్కడే పర్యటిస్తారు. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించే అంశంపై అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలేతో విస్తృత చర్చలు జరుపుతారు. ప్రధాని ద్వైపాక్షిక పర్యటన భారత్, అర్జెంటీనా మధ్య బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.

అనంతరం బ్రెజిల్‌లో 5నుంచి 8వ తేదీ వరకు ప్రధాని మోదీ పర్యటిస్తారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా జరగనున్న 17వ బ్రిక్స్ సదస్సులో పాల్గొని ప్రపంచంలో పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకోనున్నారు. ప్రపంచ పాలనా సంస్కరణలు, శాంతి, కృత్రిమ మేధస్సును బాధ్యతాయుతంగా ఉపయోగించడం, వాతావరణం, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక అంశాలతో పాటు పలు కీలక అంశాలను ప్రస్తావించే వకాశం ఉంది. అలాగే, ఈ సదస్సు నేపథ్యంలోనే పలువురు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. అనంతరం 9న నమీబియాకు వెళ్లి.. ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. నమీబియా పార్లమెంటులోనూ ప్రధాని ప్రసంగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. నమీబియాలో ప్రధాని పర్యటన ఆ దేశంతో భారత్‌కు ఉన్న బహుముఖ, లోతైన చారిత్రక సంబంధాలను పునరుద్ఘాటిస్తోందని విదేశాంగ శాఖ పేర్కొంది.

# మస్క్ అద్భుతమైన వ్యక్తి.. ఆ విషయంలోనే మా మధ్య విభేదాలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య విభేదాలు నెలకొన్న విషయం తెలిసిందే. అయితే, మస్క్‌తో విభేదాలపై ట్రంప్ తాజాగా స్పందించారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్లు విషయంలోనే ఇద్దరి మధ్య విభేదాలు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మస్క్‌పై అధ్యక్షుడు ప్రశంసలు కురిపించారు. ఫాక్స్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. మస్క్‌పై ప్రశంసలు కురిపించారు. 'మస్క్ అద్భుతమైన వ్యక్తి. తెలివైనవారు. ప్రభుత్వానికి సంబంధించిన వివిధ విషయాల్లో ఆయన చాలా బాగా పనిచేశారు' అంటూ ప్రశంసించారు. ఎలక్ట్రిక్ వాహన పన్ను క్రెడిట్ రద్దు నిర్ణయంపై మస్క్ కలత చెందారని అధ్యక్షుడు తెలిపారు. అది అతడికి కఠిన నిర్ణయమే అయినప్పటికీ.. ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ కారును కొనాలని తాను కోరుకోనని ట్రంప్ వ్యాఖ్యానించారు. కాగా, ఇటీవలే ట్రంప్ యంత్రాంగం తెచ్చిన 'బిగ్ బ్యూటీఫుల్ బిల్లు'ను మస్క్ వ్యతిరేకించడంతోనే ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ బిల్లు విషయంలో ట్రంప్‌పై మస్క్ నేరుగానే విమర్శలు గుప్పించారు. ట్రంప్‌ను అభిశంసించి, ఆ స్థానంలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌ను అధ్యక్షుడిగా చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ట్రంప్‌నకు సంబంధాలున్నాయని, ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరుందని, అందుకే దానిని ఆయన బయటపెట్టడం లేదంటూ సంచలన ఆరోపణలు చేశారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్ వ్యవహారంలో మస్క్ తీరుతో తాను విసిగిపోయానంటూ ట్రంప్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అంతేకాదు, 'మా బడ్జెట్‌లో నిధులను, బిలియన్ల కొద్దీ డాలర్లను ఆదా చేయాలంటే సులభమైన మార్గం ఎలాన్ మస్క్‌కు ఇచ్చిన ప్రభుత్వ సబ్సిడీలను, కాంట్రాక్టులను రద్దు చేయడమే' అంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనతో టెస్లా షేర్లు 14.3 శాతం నష్టపోయి, 150 బిలియన్ డాలర్ల సంపద ఆవిరైంది. ఒకే రోజు ఇంత గరిష్ట స్థాయిలో నష్టపోవడం టెస్లా చరిత్రలో ఇదే ప్రథమం. ఇది జరిగిన కొద్ది సేపటికి ట్రంప్‌ను అధ్యక్ష పదవి నుంచి అభిశంసించాలంటూ మస్క్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.



మస్క్ పార్టీ 'ద అమెరికా పార్టీ'?

అమెరికా అధ్యక్షుడు ట్రంప్, టెస్లా అధినేత మస్క్ మధ్య తీవ్ర విభేదాలు చోటుచేసుకుని మిత్రులిద్దరూ శత్రువులుగా మారిన క్రమంలో మస్క్ కొత్త పార్టీకి శ్రీకారం చుడతారనే ప్రచారం జరుగుతున్నది. ఇదే విషయాన్ని మస్క్ 'ద అమెరికా పార్టీ' అనే పార్టీ ఏర్పాటు గురించి ఎక్స్‌లో సూచనప్రాయంగా వెల్లడించారు. దీనిపై ఆయన ఇప్పటికే సామాజిక మాధ్యమంలో అభిప్రాయ సేకరణ కూడా జరిపారు. దీంతో ఈ మిలియనీర్ కొత్త పార్టీ పెట్టడం ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతున్నది.

## వారు దేవుడి శత్రువులు.. ట్రంప్, నెతన్యాహుపై ఇరాన్‌లో ఫత్వా జారీ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహుపై ఇరాన్‌లో ఫత్వా జారీ అయ్యింది. ట్రంప్, నెతన్యాహులను శత్రువులుగా పేర్కొంటూ ఇరాన్ మత పెద్ద అయతుల్లా మకరెం షిరాజీ ఈ మేరకు ఫత్వా జారీ చేశారు. వారిద్దరూ దేవుడి శత్రువులని పేర్కొన్నారు. ఈ మేరకు ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ, ఇతర సీనియర్ మతాధికారులపై బెదిరింపులను తీవ్రంగా ఖండించారు. ఇస్లామిక్ రిపబ్లిక్ నాయకత్వాన్ని బెదిరిస్తున్న ఈ ఇద్దరు నేతలను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. 'ఇస్లామిక్ వ్యవస్థకు మూలస్తంభాలైన నాయకుల ప్రాణాలకు, ముఖ్యంగా సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ప్రాణానికి ముప్పు తలపెట్టడం మతపరంగా నిషిద్ధం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు అలాంటి శత్రువులకు, వారి నేరాలకు వ్యతిరేకంగా దృఢంగా నిలబడాలి. వారి తప్పులకు పశ్చాత్తాప పడేలా చేయాలి' అని మతపరమైన తీర్పులో పేర్కొన్నారు.

## ఖర్గేజీ.. అంతా హైకమాండ్ చేతుల్లోనే ఉందా?..

# మీరు హైకమాండ్ కాదా?

**బెంగళూరు:** కాంగ్రెస్‌లో హైకమాండ్ తీసుకునే నిర్ణయాలకే కట్టుబడి ఉండాలనేది ఎప్పట్నుంచో వస్తుంది. రాష్ట్రాల్లో ఏదైనా కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన తరుణంలో అది హైకమాండ్ ఫైనల్ చేస్తుంది. ఈ విషయంలో రాష్ట్ర సీఎంలు కూడా హైకమాండ్ మాటకు ఎదురుచెప్పకూడదు. ఈ తరహా పరిణామాలను తరుచూ చూస్తూనే ఉన్నాం. మరి హైకమాండ్ అంటే ఎవరు?, ఏఐసీసీ అధ్యక్షుడే కాంగ్రెస్ హైకమాండ్ కదా.. మరి పార్టీ చీఫ్ అయిన మల్లిఖార్జున ఖర్గే నోట నుంచే హైకమాండ్ చూసుకుంటుంది అనే మాట వస్తే ఏమనాలి? ఇప్పుడు అదే జరిగింది. ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లిఖార్జున ఖర్గే.. 'హైకమాండ్ చేతుల్లో ఉంది' అంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. కర్ణాటక రాజకీయాల్లో ఏమైనా మార్పులు ఉండబోతున్నాయాా సీఎంను మార్చబోతున్నారా? అని మీడియా అడిగిన ప్రశ్నకు ఖర్గే ఒక్క ముక్కలో తెగ్గొట్టి చెప్పేశారు. అది హైకమాండ్ చేతుల్లో ఉంది అంటూ దాటవేత ధోరణి అవలంభించారు. ఇది బీజేపీకి మంచి టానిక్‌లా దొరికింది. అటు కాంగ్రెస్‌ను, ఇటు ఖర్గేపై విమర్శలు చేయడానికి అవకాశం దొరికినట్లయ్యింది. ఖర్గే చేసిన వ్యాఖ్యలపై కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య సెటైర్లతో విరుచుపడ్డారు. 'ఇక్కడ హైకమాండ్ అంటే ఎవరు? మీరు కాదా?, కాంగ్రెస్ చీఫ్‌గా ఉన్న మీరు హైకమాండ్ కాదా?, మరి ఇంకా హైకమాండ్ ఎవరు? అని తేజస్వి సూర్య పంచ్‌లు వేశారు. కాంగ్రెస్ హైకమాండ్ కనపడదు.. అది మనకు కనిపించదు.. వినిపించని దెయ్యంలా ఉంటుందేమో. మనం మాత్రం కాంగ్రెస్ హైకమాండ్ ఉందని ఫీలవుతూ ఉండాలి' అని సెటైరికల్ పంచ్‌లు విసిరారు.




## సీనియర్ సిటిజన్లు, 15 ఏళ్ల లోపు పిల్లలకు ప్రశాంత్ కిషోర్ వరాలు

పాట్నా

జన్ సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిషోర్ కీలకమైన ఎన్నికల వాగ్దానాలు చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరుగనుండటంతో గయలో సోమవారంనాడు ఆయన ప్రచారం సాగించారు. సీనియర్ సిటిజన్లు, 15 ఏళ్ల లోపు పిల్లలకు కీలక హామీలు ఇచ్చారు. 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు ప్రతినెలా రూ.2,000 పెన్షన్ ఇస్తామని, 15 ఏళ్ల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూళ్లలో ఉచిత విద్య అందిస్తామని వాగ్దానం చేశారు. 2025 డిసెంబర్ నుంచే ఈ హామీలు అమలు చేస్తామన్నారు.

**60 శాతానికి పైగా ప్రజలు మార్పు కోరుతున్నారు**

బీహార్‌లోని 60 శాతానికి పైగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అసెంబ్లీ ఎన్నికల తర్వాత నితీష్ కుమార్ తిరిగి సీఎం అయ్యే ప్రసక్తి లేదని గతవారంలో ప్రశాంత్ కిషోర్ చెప్పారు. మార్పును కోరుకుంటున్న 60 శాతం ప్రజలు ఎవరికి ఓటు వేయనున్నారనేది రాబోయే రోజుల్లో తేలుతుందని అన్నారు. జన్ సురాజ్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టే అవకాశం ఉందని, తమ పార్టీ నుంచే కొత్త సీఎం వస్తారని ధీమా వ్యక్తం చేశారు. తాను సీఎం రేసులో లేనని అన్నారు. నితీష్ కుమార్ జేడీయూకు 25 కంటే తక్కువ సీట్లే వస్తాయని, ఆ పార్టీ తన ఉనికి కోల్పోనుందని చెప్పారు. జన్ సురాజ్ పార్టీ సొంతంగానే మొత్తం 243 సీట్లలోనూ పోటీ చేస్తుందని, తమ పార్టీలోకి ఎవరు విలీనం కావాలనుకున్నా స్వాగతిస్తామని చెప్పారు. జన్ సురాజ్ పార్టీకి జూన్ 25న ఎన్నికల కమిషన్ 'స్కూల్ బ్యాగ్' గుర్తును కేటాయించింది.

గత ఎన్నికల ఫలితాలు

బీహార్‌లో జరిగిన గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ సారథ్యంలోని 'మహాఘట్‌బంధన్' 243 సీట్లలోనూ పోటీ చేసింది. ఆర్జేడీ 144 సీట్లలో పోటీ చేసి 75 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ 70 సీట్లలో పోటీ చేసి 19 చోట్ల గెలిచింది. సీపీఐ (ఎంఎల్) 19 సీట్లలో 12 గెలిచింది. ఇదే సమయంలో బీజేపీ 74 సీట్లలోనూ, జేడీయూ 43 సీట్లలోనూ గెలుపొందాయి. కాగా, 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్-నవంబర్‌లో జరగాల్సి ఉన్నాయి.

## ప్రధానితో గవర్నర్ భేటీ

-మొదటిపేజీ తరువాయి

శ్రీమహంకాళి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో లాల్‌దర్వాజ బోనాలను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. బోనాల ఉత్సవాలకు సంబంధించిన ప్రత్యేక ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ ఉత్సవాలు ఇక్కడ రెండురోజులపాటు జరగనున్నాయి. జులై 1న ఇండియా గేట్ నుంచి తెలంగాణ భవన్ వరకు అమ్మవారి గద్దెల ఊరేగింపు, ఘట స్థాపన, 2న పోతురాజు స్వాగతం, అమ్మవారికి బంగారు బోనం సమర్పణ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు!

-మొదటిపేజీ తరువాయి

నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అదేరోజు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు పరిశీలన, ఉపసంహరణకు అవకాశం కల్పించారు. జూలై 1వ తేదీన అధ్యక్ష ఎన్నిక, ప్రకటన ఉంటుంది. అధ్యక్ష ఎన్నిక ప్రక్రియలో 119 మంది రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, 38 జిల్లా శాఖల అధ్యక్షులు, 17 మంది జాతీయ కౌన్సిల్ సభ్యులు పాల్గొంటారు. రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించిన అంశంపై పార్టీ నాయకత్వం ఇప్పటికే సన్నాహక సమావేశం నిర్వహించింది. రంగారెడ్డి జిల్లా మన్నెగూడ సమీపంలోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ అభయ్‌పాటిల్, సంస్థాగత ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ తివారి తదితరులు పార్టీ రాష్ట్ర నాయకత్వానికి దిశానిర్దేశం చేశారు.

## చైనీస్ కంపెనీతో ఒప్పందం.. హెచ్‌పీవీ9 వ్యాక్సిన్ ఉత్పత్తి చేయనున్న బయోలాజికల్ ఈ సంస్థ



**హైదరాబాద్:** ప్రముఖ చైనీస్ ఫార్మా కంపెనీ రెక్‌బయో టెక్నాలజీ కంపెనీతో బయోలాజికల్ ఈ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది. దీనిలో భాగంగా హెచ్‌పీవీ9 వ్యాక్సిన్‌ను ఉత్పత్తి చేయనున్నారు. రెక్‌బయో కంపెనీ .. బీఈ సంస్థకు టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ చేయనున్నది. హైదరాబాద్‌కు చెందిన బీఈ కంపెనీకి.. డ్రగ్ సబ్‌స్టన్స్, టెక్నాలజీని రెక్‌బయో కంపెనీ అందించనున్నది. ఈ ఒప్పందం ప్రకారం.. భారత్‌లో హెచ్‌పీవీ9 టీకాను వాణిజ్య పరంగా అమ్మేందుకు పూర్తి స్థాయి హక్కులు రానున్నాయి. హెచ్‌పీవీ9 టీకాను.. రికాంబినాంట్ వ్యాక్సిన్‌గా డిజైన్ చేశారు. సుమారు తొమ్మిద రకాల హ్యూమన్ పాపిల్లోమావైరస్ నుంచి ఈ వ్యాక్సిన్ రక్షణ కల్పిస్తుంది. గర్భాశయ, యోని ప్రాంత, మూత్రాశయ, జననేంద్రియ మొటిమలు, నోటి క్యాన్సర్లకు కారణమైన వ్యాధల నివారణకు ఈ వ్యాక్సిన్ పనిచేయనున్నది. హెచ్‌పీవీ గ్రూపులో సుమారు 200 వైరస్‌లు ఉన్నాయి. కొన్నింటిని హై రిస్క్ వైరస్‌లుగా గుర్తించారు. చాలా వరకు హెచ్‌పీవీ ఇన్‌ఫెక్షన్లు.. ఇమ్యూన్ సిస్టమ్ ద్వారా నయం అవుతాయి. హై రిస్క్ హెచ్‌పీవీ ల్ల సర్వైకల్ క్యాన్సర్ సోకే ప్రమాదం ఉన్నది. మూత్రాశయ, గర్భాశయ, నోటి క్యాన్సర్లు ఎక్కువగా వస్తుంటాయి. 2019లో హెచ్‌పీవీ వల్ల మహిళల్లో సుమారు 6.20 లక్షల క్యాన్సర్ కేసులు నమోదు అయ్యాయి. ఇక పురుషుల్లో ఆ సంఖ్య 70 వేలుగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా గర్భాశయ క్యాన్సర్ వల్ల మహిళల్లో నాలుగోవంత మరణాలు సంభవిస్తున్నాయి. హెచ్‌పీవీ వ్యాక్సిన్‌తో.. సుమారు 90 శాతం సర్వైకల్ క్యాన్సర్ లేదా.. మూత్రాశయ, జననేంద్రియ వ్యాధులు సోకవు. రెక్‌బయో కంపెనీకి చెందిన ఆర్‌ఈసీ603 ప్రస్తుతం 9 నుంచి 45 ఏళ్ల మధ్య వారికి ఇస్తున్నారు. చైనాలో ప్రస్తుతం మూడవ దశ క్లినకల్ ట్రయల్స్ జరుగుతున్నాయి. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ పూర్తి అవ్వగానే, భారీ స్థాయిలో హెచ్‌పీవీ9 వ్యాక్సిన్‌ను బయోలాజికల్ ఈ సంస్థ ఉత్పత్తి చేయనున్నది.

బయోలాజికల్ ఈ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషంగా ఉన్నట్లు రెక్‌బయో కంపెనీ చైర్మెన్ డాక్టర్ లియూ యోంగ్ తెలిపారు. ఈ సహకారంతో అంతర్జాతీయ మార్కెట్లో తమ సంస్థ విస్తరించనున్నట్లు చెప్పారు. హెచ్‌పీవీ9 వ్యాక్సిన్‌ను ఇండియాతో పాటు ఇతర దేశాల్లోనూ అందుబాటులో తెచ్చేందుకు రెక్‌బయో కంపెనీతో భాగస్వామ్యాన్ని ఏర్పర్చుకున్నట్లు బయోలాజికల్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మహిమ దాట్ల తెలిపారు. కీలకమైన వ్యాక్సిన్లను అందుబాటులో తీసుకురావాలన్న ఉద్దేశంతో ఈ బంధాన్ని బలోపేతం చేస్తున్నట్లు మహిమ వెల్లడించారు.

# ప్రతిభ గల దర్శకులు ప్రకాశరావు

కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అని నిరూపించారు ప్రఖ్యాత సినీ దర్శకులు తాతినేని ప్రకాశరావు. టూరింగ్ టాకీస్‌లో అసిస్టెంట్ ఆపరేటర్ వుద్యోగంతో ప్రారంభించి, అందిన అవకాశాలను అంది పుచ్చుకుని, సహాయ దర్శకునిగా తన లక్ష్యానికి బాటలు వేసుకుని, గొప్ప దర్శకునిగా నిలిచి పోయారు. వివిధ భాషల్లో ఆయన దర్శకత్వం వహించిన చిత్రాలలో అధికంగా శత దినోత్సవాలు జరుపు కోవడం విశేషం. టి.ప్రకాశరావు లేదా తాతినేని ప్రకాశరావు (నవంబరు 24, 1924 – జూలై 1, 1992) సుప్రసిద్ధ తెలుగు, తమిళ, హిందీ సినిమా దర్శకులుగా ఖ్యాతి గడించారు. కృష్ణా జిల్లా కపిలేశ్వర పురంలో జన్మించారు. సినిమా రంగంలో యల్.వి.ప్రసాద్ షావుకారు సినిమాకు, కె.వి.రెడ్డి గారి వద్ద పాతాళ భైరవి సినిమాకు అసిస్టెంటుగా పని చేశారు. తర్వాత పరివర్తన, పల్లెటూరు, జయం మనదేరా మొదలైన ఎన్నో తెలుగు చిత్రాలకు దర్శకత్వం వహించారు. శివాజీ గణేశన్, జెమినీ గణేశన్, యం.జి.ఆర్. మొదలైన అగ్రనటులతో ఎన్నో తమిళ చిత్రాలకు దర్శకత్వం వహించారు. హిందీలో దాదాపు పెద్ద నటులందరి తోనూ 25 పైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు. సుమారు 60 పైగా దర్శకత్వం వహించిన వాటిలో కొన్ని చిత్రాలు శతదినోత్సవాలు జరుపు కున్నాయి. ఆయన తాష్కెంట్ చలన చిత్రోత్సవం లోను, ఉజ్ బెకిస్థాన్ లోను రెండు సార్లు డెలిగేషన్ లో పాల్గొన్నారు. కొత్త తరం దర్శకులుగా, తెలుగు చిత్రసీమకు చక్కని చిత్రాలు అందించగల ప్రతిభ గల దర్శకులుగా 50వ దశకంలో తాతినేని ప్రకాశరావు, సి.ఎస్.రావు, డి. యోగానంద్, కె.బి. తిలక్, ఆదుర్తి సుబ్బారావు లను పరిగణించేవారు. వారంతా యువరక్త ప్రభావ ఫలితంగా కుటుంబ కథా చిత్రాలు, ప్రయోగాత్మక, ప్రయోజనాత్మక చిత్రాలను రూపొందించినవారే. అంతేకాదు వారి చిత్రాల్లో మనోల్లాస పాటలకూ ప్రాధాన్యత ఉండేది. తాతినేని ప్రకాశరావు పుట్టింది 1924లో నవంబరు 24. కృష్ణాజిల్లాలోని కపిలేశ్వరపురంలో. తండ్రి వీరరాఘవయ్య కాంగ్రెస్‌వాది. అయినా విప్లవ భావాలుండేవి. ప్రకాశరావుని దత్తత తీసుకున్న చిన్న తాత సుబ్బయ్య ఆయనలోని విప్లవ ఆలోచనల కారణం గానే ప్రకాశరావును తండ్రి వద్దకు పంపేసారు. తండ్రి నుంచి రాజకీయం, విప్లవ భావాలు వారసత్వంగా సంక్రమించడంతో పాటు, అదనంగా సినిమా ఆసక్తి ఏర్పడింది. టూరింగ్ టాకీస్‌లో ఉచితంగా సినిమాలు చూసే అవకాశం కలిగించుకున్నారు. చిన్న తనంలోనే విద్యార్థిగా వుంటూనే రాజకీయాలు వేపు ఆసక్తి చూపారు. ఆయన ఉచితంగా సినిమా చూసే టూరింగ్ టాకీస్‌లో అసిస్టెంట్ ఆపరేటర్ వుద్యోగం సంపాదించు కున్నారు. అదీ వదిలేయాల్సి వచ్చింది కొంత కాలానికి. ప్రజానాట్య మండలి వేపు, కమ్యూనిస్ట్ సిద్ధాంతాలు వేపు ఆకర్షితులయ్యారు తాతినేని ప్రకాశరావు. ప్రజానాట్యమండలి ప్రదర్శించే కళా



కార్యక్రమాలను నిర్వహించే పనిలో పడ్డారు. మీటింగు కని ప్రకాశరావు 1946లో మద్రాసు వెళ్లగా, అక్కడ దర్శకుడు ఎల్.వి.ప్రసాద్‌తో పరిచయం ఏర్పడగా అది పెంపొందించు కున్నారు. మళ్ళీ కృష్ణాజిల్లాక తిరిగి వచ్చేసినా, ఏడాది పూర్తి కాకుండానే తను నిర్వహించే రాజకీయ సాంస్కృతిక వ్యవహారాలకు స్వస్తి చెప్పి, మద్రాసు చేరుకుని ఎల్.వి.ప్రసాద్ దర్శకత్వంలో కె.ఎస్.ప్రకాశరావు హీరోగా రూపొందిన ద్రోహి చిత్రానికి అసిస్టెంట్ డైరక్టర్ అయ్యారు. ఎల్.వి.ప్రసాద్ వద్దనే మనదేశం, సంసారం, షావుకారు, పెళ్ళి చేసి చూడు చిత్రాలకు. కె.వి.రెడ్డి వద్ద పాతాళ భైరవి చిత్రానికి సహాయ దర్శకుడుగా పనిచేసారు. పీపుల్స్ ఆర్ట్స్ సంస్థ నిర్మించిన పల్లెటూరు చిత్రంలో దర్శకుడయ్యారు ప్రకాశరావు. సంక్రాంతి పండుగ సందర్భంగా సంబరాలు, గ్రామాల్లో ఉండే చెడుగుడు ఆట వంటివి అత్యంత సహజంగా చిత్రీకరించడమే కాకుండా సంక్రాంతి పండుగ గురించి ఒక పాట, దేశభక్తిని ప్రబోధించే పాట ఒకటి, తెలుగు తేజం వివరించే చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా.. పాటని చిత్రీకరించారు. ఎన్టీఆర్, ఎస్వీఆర్, సావిత్రి, నాగభూషణం ఈ చిత్రాలకి ముఖ్య పాత్రధారులు. పల్లెటూరు అందాలు, ఆనందాలు వర్ణించిన ఈ చిత్రం 1952లో విడుదలై విజయం సాధించింది. 1953లో ఎన్టీఆర్ నటించిన పిచ్చి పుల్లయ్యని డైరక్ట్ చేసారు. తరువాత అన్నాచెల్లెలు నాటకం ఆధారంగా అక్కినేని, ఎన్టీఆర్, సావిత్రి ప్రధాన పాత్రలు పోషించగా పరివర్తన చిత్రం రూపొందించారు. ఈ చిత్రం తమిళంలో డబ్ అయి ఘన విజయం సాధించింది. 1954లో విడుదలైన ఆ చిత్రంలో నీతి నియమాలు, మానవతా విలువులు ఆదర్శాలు చక్కగా చిత్రీకరించారు. అక్కినేనితో నిరుపేదలు చిత్రాన్ని తీసి 1954లోనే విడుదల చేసారు. 1959లో విడుదలైన ఇల్లరికం సాధించిన విజయం అందరికీ తెలిసిందే. 1958లో 'అమర్‌దీప్' అనే హిందీ చిత్రానికి దర్శకత్వం వహించడం ద్వారా బాలీవుడ్ లోనూ ప్రవేశించారు. జయం మనదే, మా బాబు, మైనర్ బాబు, సంసారం, చిరంజీవి రాంబాబు, గాలి పటాలు, గంగా భవాని, పొగరు బోతు, ఆశా జ్యోతి, భారతంలో అర్జునుడు తదితర చిత్రాలకు తెలుగులో దర్శకత్వం వహించారు. తాతినేని ప్రకాశరావు కజిన్ అయిన తాతినేని రామారావు, ప్రకాశరావు వద్ద అసిస్టెంట్ డైరక్టర్‌గా పనిచేసి ఆయన కూడా ఆయన బాటలో ప్రయాణం చేసి, తెలుగు చిత్రాలు, హిందీ చిత్రాలు డైరక్ట్ చేసారు. హిందీలో స్టార్ డైరక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు. కె.ప్రత్యగాత్మ కూడా తాతినేని ప్రకాశరావు శిష్యుడే. ప్రత్యగాత్మ హిందీ చిత్ర రంగాన్నీ ఏలారు కె.పి.ఆత్మగా. వి.మధుసూదన రావు, గుత్తా రామినీడు, కె. హేమాంబరధర రావు, తాతినేని ప్రకాశరావు వద్దనే దర్శకత్వ శాఖలో శిక్షణ పొంది హిట్ చిత్రాల దర్శకులుగా రాణించారు. తెలుగు హిందీ భాషలలో కొన్ని చిత్రాలను డైరక్ట్ చేసిన టి.ఎల్.వి.ప్రసాద్, తాతినేని ప్రకాశరావు కుమారుడు. ఆయన తాతినేని ప్రసాద్ కూడా కొన్ని చిత్రాలను డైరక్ట్ చేసారు. వినోదంతో పాటు విజ్ఞానం కూడా అందించాలని సమాజంలోని సమస్యలను కూడా చర్చించాలని, కుటుంబ పరమైన సమస్యలు, సరదాలు చక్కగా చూపించాలని ప్రయత్నించి, సఫలం చెందేవారు. దర్శకుడుగా, అందుకే తాతినేని ప్రకాశరావు చిత్రాలలో కథబీ కథనం నాటకీయంతో ఆకట్టుకునేలా ఉండేది. తాతినేని ప్రకాశరావు 1992, జూలై 1న మృతి చెందారు.

# విత్తన జీవితం ... దేశానికి రైతు సేవ అంకితం

ప్రతి సంవత్సరం జూలై 1న నిర్వహించే ప్రపంచ వ్యవసాయ దినోత్సవం, మానవ జాతి జీవనాధారమైన వ్యవసాయ రంగ ప్రాముఖ్యతను గుర్తుచేసే సందర్భం. ఈ రోజు అన్నదాతల కృషిని గౌరవించడం, వ్యవసాయ రంగానికి అంకితభావంతో పని చేసే ప్రతి ఒక్కరికి అభినందన తెలిపే ఉదాత్త సందేశాన్ని ప్రసారం చేస్తుంది. ఇది కేవలం ఒక దినోత్సవం మాత్రమే కాదు... భవిష్యత్తు ఆహార భద్రతకు, పర్యావరణ పరిరక్షణకు, గ్రామీణాభివృద్ధికి, సమాజ సమతుల్యతకు మూలమైన వ్యవసాయాన్ని మనస్ఫూర్తిగా ఆలోచించే రోజు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూలై 1న ప్రపంచ వ్యవసాయ దినోత్సవాన్ని నిర్వహించడం ఒక భావోద్వేగ పూరిత సందేశాన్ని అందిస్తుంది. వ్యవసాయ రంగం కేవలం ఆహారం పండించే వృత్తిగా మాత్రమే కాకుండా మానవ జీవన రేఖగా, పర్యావరణ పరిరక్షకంగా, సమాజాభివృద్ధికి ప్రేరణగా నిలుస్తోంది. ఈ దినోత్సవం సందర్భంగా అన్నదాతల కృషికి అభినందన తెలుపుతూ, భవిష్యత్ సవాళ్లను పరిష్కరించే దిశగా సామూహిక చింతన అవసరమవుతుంది. వ్యవసాయం కేవలం పంటలు పండించడం అనే అర్థానికి మాత్రమే పరిమితమయ్యే రంగం కాదు. ఇది ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక, కోట్లాది మందికి ఉపాధి మార్గం, సమాజ సంస్కృతికి ప్రాణనాడి, పర్యావరణ సమతుల్యతకు నిర్ధారక శక్తి. గ్రామీణ జీవితానికి పునాది వేసే వ్యవసాయం మన సంస్కృతి, ఆచారాలతో సైతం జతపడి ఉంది. పండుగలు, పంటల కట్టుబాట్లు, వర్షాకాలపు వేడుకలు అన్నీ వ్యవసాయ దశల ఆధారంగా రూపుదిద్దుకున్నవే. వ్యవసాయ రంగం ప్రపంచ జనాభాలో దాదాపు 26 శాతం మంది ఉద్యోగ అవ కాశాలపై ప్రభావం చూపుతోంది. ప్రపంచ వ్యాప్తంగా రెండు బిలియన్ మందికి పైగా ప్రజలు నేరుగా వ్యవసాయ సంబం ధిత రంగాల్లో పని చేస్తున్నారు. భారతదేశం లోనే సుమారు 54 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. 2023– 24 గణాంకాల ప్రకారం భారత దేశంలో వ్యవసాయ రంగం జాతీయ స్థూల ఉత్పత్తిలో సుమారు 18.3 శాతం వాటా కలిగి ఉంది. ఈ రంగం ద్వారా ముడి సరుకులు, ఆహారం, జాతికి జీవనాధారం లభించడమే కాకుండా, పలు పరిశ్రమలకు మౌలిక మద్దతు లభిస్తోంది. ఉదాహరణకు, పత్తి, చెరకు, నూనె గింజలు, ధాన్యాలు వంటి పంటల ద్వారా వస్త్ర, చక్కెర, నూనె పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయి. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో వాతావరణ మార్పులు కీలకంగా ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో పంటల దిగుబడిపై దుష్ప్రభావం పడుతోంది. ఐపీసీసీ



నివేదికల ప్రకారం 2050 నాటికి వర్షాధారిత సాగు ప్రాంతాలలో 10– 25 శాతం దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. భారత దేశంలో తూర్పు రాష్ట్రాల నుంచి పశ్చిమ ప్రాంతాల దాకా వాతావరణ అస్థిరతలు రైతులకు నష్టాలను కలిగిస్తున్నాయి. నీటి కొరత, భూసార హీనత, వ్యవసాయ రుణ భారం, మార్కెటింగ్ లో అసమతుల్యత, మధ్యవర్తుల వలయంలో రైతు ఆదాయం తగ్గిపోవడం వంటి అంశాలు రైతుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇంకా, భారత దేశంలో రైతు ఆదాయం నామమాత్రంగా పెరుగుతోంది. 2017 నుండి 2023 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా రైతుల సగటు నెలవారీ ఆదాయం రూ. 8,000– 10,000 మధ్యగానే ఉందని 'ఎన్‌ఎస్ఎస్ఓ' నివేదికలు సూచిస్తున్నాయి. ఈ ఆదాయంతో కుటుంబ ఖర్చులు, విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులు మిళితం చేస్తే వ్యవసాయాన్ని కొనసాగిం చటం చాలా కష్టమైనదిగా మారింది. ఫలితంగా యువత వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాల్లో ఉద్యోగాల కోసం వలస బాట పడుతున్నారు. ప్రపంచ జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్తు ఆహార అవసరాలను తీర్చాలంటే వ్యవసాయ రంగం సామర్థ్యాన్ని గణనీయంగా అభివృద్ధి చేయా ల్సిన అవసరం ఉంది. వ్యవసాయ రంగానికి ఆధునికతను చేర్చడం అత్యవసరమవుతోంది. స్మార్ట్ ఫార్మింగ్, డ్రోన్ సాంకే తికత, భూసార పరీక్షా పద్ధతులు, మైక్రో ఇరిగేషన్ పద్ధతులు, డిజిటల్ మార్కెట్ ప్లాట్‌ఫామ్‌లు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు వంటి ఆధునిక విధానాల ద్వారా వ్యవసాయాన్ని సమర్థవంతంగా తీర్చిదిద్దవచ్చు. దీనివల్ల నూతన తరం యువత వ్యవసాయాన్ని ఆదాయ సాధక రంగంగా భావించే అవకాశముంది. అంతేకాదు, సుస్థిర వ్యవసాయ విధానాలను అవలంబించడం ద్వారా పర్యావరణానికి హాని లేకుండా సాగు కొనసాగించవచ్చు. జీవ వ్యవసాయం, సహజ వ్యవసాయం, మల్చింగ్, ఇంటిగ్రేటెడ్ క్రాప్ మేనేజ్‌మెంట్ వంటి పద్ధతులు భవిష్యత్‌లో వ్యవసాయ భద్రతను నిర్ధారించ గలవు. ప్రపంచ వ్యవసాయ దినోత్సవం వ్యవసాయ రంగానికి నూతన దిశలను సూచించే, రైతులకు మానసిక, సాంకేతిక, ఆర్థిక మద్దతును చాటే ఒక చైతన్య దినంగా నిలవాలి. ఈ రోజు రైతు సమస్యలపై చర్చించడమే కాకుండా, సమగ్ర వ్యవసాయ విధానాలు, గవర్నెన్స్‌లో వ్యవసాయానికి ప్రాధాన్యత, విద్యా రంగంలో వ్యవసాయాన్ని ప్రధానాంశంగా చేర్చడం వంటి అంశాలపై దృష్టి సారించాలి. రైతు చెమటే మన దేశ అభివృద్ధికి మూలాధారం. ఆ చెమట విలువను గుర్తించడం, వ్యవసాయ రంగాన్ని ఆదునికతతో మేళవించడం మనందరి బాధ్యత. వ్యవసాయం మన వంటలపై మాత్రమే కాదు – మన దేశపు భద్రత, మనుగడ, సమాజ సంస్కృతి, పర్యావరణపై ప్రభావం చూపే రంగం. అలాంటి రంగానికి అంకితమైన ఈ దినోత్సవాన్ని కేవలం జ్ఞాపకార్థ దినంగా కాక, రైతు జీవితాన్ని వెలిగించే ఉద్యమ దినంగా మలచుకుందాం.

# రాజకీయాలలో చెరగని ముద్ర వేసిన పిడతల

ఆయన ఒక అరుదైన నాయకుడు. ఏకగ్రీవంగా శాసన మండలికి ఎన్నికైన వ్యక్తి. శాసన సభ, శాసన మండలి రెండింటికీ అధ్యక్షునిగా ఎన్నికైన అరుదైన, అపూర్వ రికార్డును సొంతం చేసుకుని సమర్థ వంతంగా ఉభయ సభలను నడిపి, సామర్థ్యాన్ని చాటి చెప్పిన ఘనుడు. పలు మార్లు జైలు శిక్ష అనుభవించిన ఉద్యమ కారుడు. ప్రావెన్షియల్ పార్లమెంటేరియన్. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ తొలి అధ్యక్షుడు. బహుభాషా కోవిదుడు. పాత్రికేయుడు. ఆయనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన పిడతల రంగారెడ్డి. పిడతల రంగారెడ్డి (నవంబర్ 10, 1917 – జూలై 1, 1991), ఆంధ్రప్రదేశ్ కు చెందిన రాజకీయ నాయకుడు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరు, శాసనమండలి అధ్యక్షుడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండు సభలకు (శాసనసభ, శాసనమండలి) అధ్యక్షుడిగా పనిచేసిన ఏకైక వ్యక్తి. గిద్దలూరు శాసనసభ నియోజక వర్గం నుండి నాలుగుసార్లు శాసన సభకు ఎన్నికయ్యారు. గిద్దలూరు శాసనసభ నియోజవర్గం ఏర్పడక ముందు 1952లో తొలిసారిగా కంభం శాసనసభ నియోజవర్గం నుండి గెలిచి శాసనసభ సభ్యుడయ్యారు. పిడతల రంగారెడ్డి... ప్రకాశం జిల్లా, రాచర్ల మండలం అనుమలవీడు గ్రామానికి చెందిన పిడతల వెంగళరెడ్డి, పిచ్చమ్మలకు 1917, నవంబర్ 10న రంగారెడ్డి జన్మించారు. 1937లో కొత్తపట్నంలో కాంగ్రేసు పార్టీ సోషలిష్టు విభాగం నేతృత్వంలో జరిగిన రాజకీయ పాఠశాలలో శిక్షణ పొందారు. 1939లో గిద్దలూరులో వ్యక్తిగత సత్యాగ్రహంలో పాల్గొని ఐదు వందల రూపాయల జరిమానా చెల్లించడంతో పాటు ఆరు నెలల జైలు శిక్ష అనుభవించారు. 1940 కర్నూలు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, సత్యాగ్రహంలో పాల్గొని జరిమానా చెల్లించటంతో పాటు జైలు శిక్షను కూడా అనుభవించారు. 1941లో కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, 500 రూపాయలు జరిమానా తో బాటు 3సంవత్సరముల జైలు శిక్ష అనుభవించారు. 1950వ సంవత్సరములో మద్రాసు శాసనసభ నుండి ప్రావెన్షియల్ పార్లమెంట్‌కు ఎన్నికైనారు. విశాలాంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత పిడతల రంగారెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తొలి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1952–1959 వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా వ్యవహరించారు. పిడతల 1952వ సంవత్సరములో ఉమ్మడి మద్రాసు శాసనసభకు నేటి ప్రకాశం జిల్లా కంభం నియోజకవర్గం నుండి ఎన్నికైనారు. 1955వ సంవత్సరములో గిద్దలూరు నియోజకవర్గం మండి ఆంధ్ర శాసనసభకు శాసనసభ్యుడిగా ఎన్నికైనారు. ఆయన దామోదరం సంజీవయ్య మంత్రివర్గంలో 1960వ సంవత్సరం జనవరి 11వ తేదీ నుండి 1962వ సంవత్సరం మార్చి 11వ తేదీ వరకు ప్రణాళిక అభివృద్ధి, పంచాయతీరాజ్, సమాచార, ప్రచారం, పర్యాటక శాఖ మంత్రిగా పనిచేసారు. ప్రణాళిక శాఖా మంత్రిగా ఆయన చేపట్టిన కార్యక్రమాలు, ఆ శాఖను ఆయన నడిపించిన తీరు తెన్నులు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొంది ఆంధ్రప్రదేశ్ గౌరవ ప్రతిష్టలను ఇనుమడింప చేసాయి..ఒకప్పటి పాత్రికేయుడిగా, ప్రతిరోజూ ఒక ప్రెస్‌నోట్‌తో పాత్రికేయులకు బాగా పని కల్పించేవారు. భాషావేత్త అయిన రంగారెడ్డి ఇంగ్లీషు, తమిళం, తెలుగు, హిందీ, ఉర్దూలలో అనర్గళంగా మాట్లాడేవారు. 1968వ సంవత్సరములో స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి విధాన పరిషత్తుకు పోటీ లేకుండా ఎన్నికైన రంగారెడ్డి 15.07.1968 నుండి 13.03.1972 వరకు విధాన పరిషత్తు చైర్మన్ గా పనిచేశారు. ఆయన విధాన పరిషత్తు చైర్మన్ గా సభా కార్యక్రమాలను నడిపించిన తీరు, అవలంభించిన విధానాలు, అన్ని పక్షాల సభ్యుల మన్ననలు, ప్రశంసలను పొందాయి. 1970వ దశకపు చివర్లో ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ మూడు వర్గాలుగా చీలిపోయినప్పుడు, ఇందిరా గాంధీకి ససేమిరా మద్దతును ఇవ్వకూడదని నిశ్చయించుకొని, పిడతల రంగారెడ్డి తన వర్గంతో అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న జనతా పార్టీలో చేరారు. 1972వ సంవత్సరములో గిద్దలూరు నియోజకవర్గం నుండి ఐదవ శాసనసభకు ఎన్నికైన ఆయన, 1972–1974 సంవత్సరాల మధ్య కాలంలో స్పీకరుగా పనిచేసి ఆ పదవికి కీర్తి ప్రతిష్టలు తీసుకు వచ్చారు. జలగం వెంగళరావు మంత్రి వర్గంలో రంగారెడ్డి ఆర్థిక, వాణిజ్య పన్నులు గృహనిర్మాణం, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రిగా పనిచేసారు. ఆయన 1978వ సంవత్సరము ఆరవ శాసనసభకు, 1985వ సంవత్సరము ఎనిమిదవ శాసనసభకు గిద్దలూరు నియోజకవర్గం మండి ఎన్నికైనారు. 1985 ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు తెలుగుదేశం పార్టీ ఆయనకు మద్దతునిస్తూ గిద్దలూరు శాసనసభా నియోజక వర్గంలో అభ్యర్థిని నిలబెట్టలేదు. ఆ ఎన్నికలలో గెలిచిన రంగారెడ్డి, ఆ తరువాత తెలుగుదేశం పార్టీలో చేరి, మరణించే దాకా తెలుగుదేశం లోనే కొనసాగారు. 1985వ సంవత్సరములో ప్రోటెం స్పీకరుగా బాధ్యతలను నిర్వహించారు. శాసనసభకు మంత్రి మండలి సమిష్టి బాధ్యత వహించే పేరుతో ఒక మంత్రి తరపున వేరొక మంత్రి సమాధానాలు ఇవ్వడం, ముఖ్యమంత్రి పేరున వున్న సభా కార్యక్రమాన్ని ఇతర మంత్రులు నిర్వహించడం ఒక అలవాటుగా మారకూడదని అనివార్య కారణాల వల్లనో లేదా కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగానే ఆ విధంగా చేయాలని పేర్కొంటూ 1974 జనవరి 23వ తేదీన పిడతల రంగారెడ్డి స్పష్టంగా రూలింగు ఇచ్చి తమ వ్యక్తిత్వాన్ని చాటి చెప్పారు. రంగారెడ్డి, 1969లో ట్రినిడాడ్, టుబాగో, 1971లో మాల్టాయ్ దేశాలలో జరిగిన కామన్ వెల్త్ పార్లమెంటరీ సదస్సులలో పాల్గొన్నారు. అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ రష్యా మొదలైన దేశాలలో పర్యటించారు. విధాన పరిషత్తు చైర్మన్ గా, శాసనసభ స్పీకరుగా ఎంతోమందికి ఆదర్శ ప్రాయులైన పిడతల రంగారెడ్డి 1991 సంవత్సరము జూలై ఒకటవ తేదీన మరణించారు.

# డిగ్రీ అడ్మిషన్లు తక్షణమే ప్రారంభించాలి

విద్యా సంవత్సరం మొదలు అయినా ప్రారంభం కానీ డిగ్రీ అడ్మిషన్లు నోటిఫికేషన్??
ఉన్నత విద్యశాఖ, ఉన్నత విద్యా మండలి మధ్య కోల్డ్ వార్ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆపాలి
ప్రభుత్వం పాలన ఏడాది పూర్తి అయిన ఇప్పటికీ రాష్ట్రంలో 8 యూనివర్సిటీలలో ఇంచార్జ్ వైస్ ఛాన్సర్??
డిగ్రీలో డబుల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలి
ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి




**అనంతపురం అర్బన్,(ప్రభాత సూర్య)** అనంతపురం నగరంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళాయి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుల్లాయి స్వామి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం అయినప్పటికీ ఇంతవరకు డిగ్రీ అడ్మిషన్ల నోటిఫికేషన్ ప్రారంభం కాలేదని మండిపడ్డారు. ఇంటర్ ఎగ్జామ్స్ పూర్తి అయ్యి డిగ్రీ చేరాలని విద్యార్థులు ఆశతో ఉన్నప్పటికీ ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించలేదని పేర్కొన్నారు. ఉన్నత విద్యా మండలి లో ఇద్దరి మధ్య జరుగుతున్న కోల్డ్ వార్ వల్ల విద్యార్థి జీవితాలు నష్టపోతున్నారని పేర్కొన్నారు తక్షణమే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఉన్నత విద్యా మండలి చైర్మన్ మధు మూర్తి, ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ మధ్య జరుగుతున్న కోల్డ్ వార్ వల్ల అడ్మిషన్లు నిలిచిపోవడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది యూనివర్సిటీలకే నేటికి ఇన్చార్జి పరిపాలనే కొనసాగిస్తున్నారని మండిపడ్డారు ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ తమ పార్టీలో ఉన్నటువంటి నాయకులకు నామినేటెడ్ మరియు డైరెక్టర్లు చైర్మన్ ల పదవులు వస్తున్నాయి కానీ నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తును తీర్చిదిద్దేటువంటి యూనివర్సిటీలకు వైస్ ఛాన్సర్ నియమించడంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిందని పేర్కొన్నారు.. చాలా విశ్వవిద్యాలయాల్లో వీసీల మొదలుకొని అనేక కీలక స్థానాలలో ఇన్చార్జిలే కొనసాగడం వల్ల పాలనపై తీవ్ర ప్రభావం పడుతుందని మండిపడ్డారు. ఇన్చార్జిలు వీసీలు నియమించిన తర్వాత ఆరు నెలల్లో రెగ్యులర్ విసిలను నియమించాలి కానీ ఉన్నత విద్యలో ఇద్దరి మధ్య జరుగుతున్న వార్ వల్ల నేటికీ వైస్ ఛాన్సులర్ల నియమించడం కూడా వెనకడుగులో ఉన్నారని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ఉన్నత విద్యాశాఖ పైన దృష్టి పెట్టి ఉన్నత విద్యాశాఖలో జరుగుతున్న వారం తక్షణమే ఆపి డిగ్రీ అడ్మిషన్ల నోటిఫికేషన్లను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఉన్నత విద్యలో ఏ కోర్సులు ఉండాలా లేదా అన్న నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ఉన్నత విద్యా మండలి సంస్థపై ఉంటుందన్నారు,కానీ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్ వీరిద్దరూ అధికారులు డైరెక్టుగా విద్యాసంస్థలకు వెళ్లి విద్యార్థులను ఎంక్వయిరీ చేశారు. డిగ్రీ విద్యా సంవత్సరం ప్రారంభమైతే ఎవరిని మీరు ఎంక్వయిరీ చేశారని ప్రశ్నించారు.ఇంకా హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఎందుకని పేర్కొన్నారు..ఇద్దరు వ్యక్తులకు సరిపోవడం వల్ల ఉన్నత విద్యలో చాలా సంఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. డిగ్రీలో డబ్బులు మేజర్ విధానం విద్యార్థులు తమకు ఇష్టమైనటువంటి కోర్స్ వైపు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు కేవలం సింగిల్ మేజర్ విధానాన్ని ఏర్పాటు చేయడం వల్ల చాలామంది విద్యార్థులు నష్టపోతారని పేర్కొన్నారు ఇప్పటికే కొన్ని జిల్లాలలో సర్వేలు చేసినప్పటికీ మెజారిటీ అభిప్రాయం డబుల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు కానీ ఉన్నత విద్యలో కొంతమంది అవగాహన లోపం వలన సింగిల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలని చూస్తున్నారని తక్షణమే విద్యార్థులకు లాభం చేకూరేటువంటి డబుల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.. డిగ్రీ అడ్మిషన్లను తక్షణమే ప్రారంభించాలని పేర్కొన్నారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర అధ్యక్షులు మంజునాథ్, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, సహాయ కార్యదర్శి చందు,పవన్, విజయ్, చిన్న కార్తీక్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు

# పేదల విద్య పైన చిత్త శుద్ధిలేని రాష్ట్ర ప్రభుత్వం

**జులై 4,5 తేదీ లలో జరిగే జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులు జయప్రదం చేయండి**

**కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్**




**తుర్కయంజాల్, జూన్ 30, ప్రభాత సూర్య:** కెవిపిఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతు లు జులై 4,5 తేదీలలో తుర్కయాంజల్ మున్సిపాలిటీ మన్నెగూడ ఎన్ఎస్ఆర్ నగర్ లో 2 రోజుల పాటు జరగబోతున్నవి ఈ క్లాసులను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ సామెల్ మస్కు ప్రకాష్ కారత్ కోరారు. వారు మాట్లాడుతూ కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులు జులై 4,5 తేదీలలో మన్నెగూడా ఎన్ఎస్ఆర్ నగర్ కాలనిలో జరగబోతున్నవి ఈ క్లాసులు జయప్రదం చేయాలన్నారు.గురుకులాలను నిర్వీర్యం చేస్తున్నారని బెస్ట్ అవైలబుల్ స్కీం విద్యార్థినీ విద్యార్థులకు నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ బిల్లులు ఉండడం వలన జిల్లాలో విద్యార్థులను స్కూల్లో జాయిన్ చేసుకోవడం లేదని ఫీజులు కట్టమని పుస్తకాలు బట్టలు కొనమని ఎంతో మనోవేదనకు యజమాన్యాలు గురిచేస్తున్న అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర మంత్రులు కానీ జిల్లా కలెక్టర్ కానీ ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని అన్నారు. విద్యార్థులకు విద్య అందించుటకు ఇప్పటికైనా పెండింగ్ బిల్లును విడుదల చేసి ప్రతి ఒక్క విద్యార్థిని పాఠశాలలో జాయిన్ చేయించి బట్టలు పుస్తకాలు అందించాలని కోరారు. సంక్షేమ హాస్టల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ప్రకటనలకి ఆర్భాటాలకే పరిమితమైన మెనూ ఎక్కడా సక్రమంగా అమలు చేయడానికి అవసరమైన సిబ్బంది లేరని కనీసం ఈ పూటన ఏమి పెట్టాలి అనేది కూడా ప్రభుత్వం నిర్ణయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. మెరుగైన విద్య అందించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో దళితుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో విద్యా వైద్యం ఉపాధి ఇండ్లు ఇళ్ల స్థలాలు ఉపాధి హామీ సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో %నెజజూం% జిల్లా నాయకులు జె ఆశీర్వాదం,ఎన్ యాదగిరి.పి జంగయ్య,పగిల్ల మధు,జ్యోతి బసు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో మరో ఎన్నికల హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకాన్ని ప్రారంభించాలని చూస్తున్నారు. దీనికి సంబంధించిన కసరత్తు చేస్తున్నారు. ఇప్పటి వరకు చాలా రాష్ట్రాల్లో ఈ పథకాన్ని అమలు చేసినా ఏపీ అత్యుత్తమం అవుతుందని చంద్రబాబు చెబుతున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించారు. దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో ఈ ఉచిత బస్ పథకం అమలు అవుతోంది. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఒక్కొక్కరు ఒక్కో విధానం పాటిస్తున్నారు. అన్నింటిపై అధ్యయనం చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త విధానం తీసుకొస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని మహిళలంతా ఆనందపడేలా ఉంటుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థిక కష్టాలు ఇంకా వెంటాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అయినా వాటిని అధిగమించి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చాలా వరకు అమలు చేశామని ఇప్పుడు బస్ పథకాన్ని అమలు చేయబోతున్నామని పేర్కొన్నారు. ఈ పథకం అమలు విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ఎక్కడా ఎవరూ అసంతృప్తి లేకుండా పక్కా ప్రణాళికతో అమలు చేయబోతున్నట్టు తెలిపారు. ఉచిత బస్ హామీ అమలు అయితే రద్దీ పెరుగుతుందని అందుకు తగ్గట్టు బస్‌లు కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరం అయితే అద్దెకు తీసుకోవాలని సూచించారు.

ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి... ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్థత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.


పరిశీలనకు సీఎం ఆదేశాలు?

బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి" అని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందిని సీఎంకు అధికారులు వివరించారు.రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది.ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు.

ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు.

మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది.ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా... ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది.అయితే రాష్ట్రంలో దాదాపు 90 శాతం మంది మహిళలు ఆర్టీసీ బస్‌లు ఎక్కుతారని చంద్రబాబు అంచనా వేశారు. ఇప్పటికే ఏటా దాదాపు 43కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఆర్టీసీల్లో ప్రయాణిస్తున్నారు. ఇప్పుడు పథకం అమలు చేస్తే కచ్చితంగా ఇది 75 కోట్లు దాటుతుందని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే ఆర్టీసీని సిద్ధం చేయాలని సీఎం సూచించారు. ఇప్పుడు ఉన్న బస్‌లు అందుకు సరిపోవని అంచనాకు వచ్చారు. కొత్తగా దాదాపు 2500 బస్‌లు కొనుగోలు చేయాల్సి వస్తుందని దీనికి వెయ్యి కోట్లు ఖర్చు అవుతుందని తేల్చారు. ఈ విషయంలో వివిధ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు చంద్రబాబు.

## గుంతలు పడ్డ సీసీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రమాదాల గురి కాకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలి



**భూదాన్ పోచంపల్లి, జూన్ 30( ప్రభాత సూర్య):** గుంతలు పడ్డ సీసీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రమాదాలకు గురికాకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పోచంపల్లి మండలం పిల్లాయపల్లి గ్రామంలోని అంకం ఎల్లయ్య ఇంటి నుండి గువ్వలేటి చౌరస్తా వరకు గుంతలు పడ్డ సీసీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ఈ రోడ్డు వెంట అనేక మంది విద్యార్థులు స్కూలుకు పోయి వస్తారని, ఎస్సీ వాడ, కమలానగర్ కాలిని వాసులు, రంగనాయక స్వామి దేవాలయం మైనార్టీలకు సంబంధించిన మజీద్ తో పాటు అనేకమంది రైతులు, వృత్తిదారులు నిత్యము వందలాదిమంది రాకపోకలను కొనసాగిస్తారని అన్నారు. ఈ రోడ్డు వెంబడి అధిక లోడుతో వందలాది లారీలు రాక పోకలవల్ల సీసీ రోడ్డు మొత్తం ధ్వంసమై కంకర తేలి గుంతలు పడి ప్రయాణికులు అనేక సందర్భంలో ప్రమాదాల గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గుంతలు పడ్డ సీసీ రోడ్డుకు మరమతులను తక్షణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ మాజీ కార్యదర్శి, మాజీ సర్పంచ్ గూడూరు అంజిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి , సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, గ్రామ ప్రజలు కంజర్ల బిక్షపతి,కల్లేపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భూక్య సంతోష్ నాయక్ ఎన్నిక



**భువనగిరి,జూన్ 30( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని సంగ్య తండకు చెందిన భూక్య సంతోష్ నాయక్ గతంలో యాదాద్రి భువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితిగా అధ్యక్షులుగా కొనసాగారు. సోమవారం జాతీయ,రాష్ట్ర కమిటీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నియమించడం జరిగింది.ఈ సందర్భంగా భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నియమించిన రాష్ట్ర, జాతీయ కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రజా శ్రేయస్సు కొరకు, గిరిజనుల హక్కుల సాధనకై నిత్యం పాటుపడుతనని, గిరిజన ప్రజల యొక్క అభివృద్ధికి పాటుపడతానని ప్రజలను చైతన్య చేసి, ప్రతి తండాలో 100% అక్షరాస్యతకు కృషి చేస్తానన్నారు

## ఇండ్ల స్థలాలు పంపిణి చేయాలి... కాంగ్రెస్ నేత జక్కలి ఐలయ్య యాదవ్



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 30( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల లచ్చమ్మగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఇండ్ల స్థలాలను గ్రామం లో ని ఇండ్ల స్థలాలు లేని పేదల కు పంపిణి చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆ గ్రామ మాజీ సర్పంచ్ జక్కలి ఐలయ్య యాదవ్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ని కోరారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తో కలిసి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామం లో ఉన్న పేదల కు ఇండ్ల స్థలాలు ఇవ్వడం కోసం సర్వేనెంబర్ 66,67,68,69, లో 4.25 ఎకరాలు భూమి ప్రవేటు వ్యక్తి పట్టాదారు నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిందని...ప్రజల కు పంపిణి చేయలేదని తహసీల్దార్ కు వివరించారు.తక్షణమే భూమి సర్వే చేసి హద్దు లను నిర్ణయించి.. ఇండ్ల స్థలాలు పంపిణి చేయాలనీ కోరారు. వెంటనే సర్వే చేసి.. ఇండ్ల స్థలాలు పంపిణి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అన్నారు..ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి నోముల మాధవరెడ్డి. నాయకులు జక్కలి విక్రమ్, పగిళ్ల శేఖర్,వరకుప్పల ఇద్దయ్య తదితరులు ఉన్నారు

## తిరుమలలో ప్రధానమంత్రి ఈ-బస్ సేవా

**తిరుమల :** తిరుమల శ్రీనివాసుడని రోజుకు వేల మంది దర్శించుకుంటారు. ఇలా వస్తున్న వాళ్ల సంఖ్య పెరుగుతోంది. అయితే ఇలా భారీగా భక్తులు తరలి వస్తున్న టైంలో వివిధ ప్రమాదాలు జరుగుతున్నాయి. తొక్కిసలాట, రోడ్డు ప్రమాదాలు, జంతువుల దాడి, అనారోగ్య కారణాలు ఇలా చాలా ఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటి సమయాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. ఇకపై తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే వారికి బీమా సౌకర్యం కల్పించాలని టీటీడీ ప్రయత్నిస్తోంది. తిరుమలేశుడి దర్శనం కోసం రోజుకు 70వేల నుంచి లక్ష మంది వరకు భక్తులు వస్తుంటారు. వీరి సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం చాలా సౌకర్యాలు కల్పిస్తుంది. కొండపైకి చేరినప్పటి నుంచి మళ్లీ దర్శనం చేసుకొని తిరిగి వెళ్లే వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతోంది. ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ కొన్నింటిని నియంత్రించలేని పరిస్థితి నెలకొని ఉంటుంది. అందుకే అలాంటి దుర్ఘటనలు జరిగి భక్తులు మరణిస్తే వారికి మూడు లక్షల వరకు పరిహారం ఇస్తున్నారు. దీనికి బదులు మరిన్ని సౌకర్యాలతో బీమా ఫెసిలిటీ కల్పిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తోంది టీటీడీ. అలిపిరిలో భక్తులు మొదలైనప్పటి నుంచి స్వామిని దర్శించుకొని మళ్లీ తిరిగి అలిపిరి చేరుకునే వరకు బీమా వెసులుబాటు కల్పించాలని చూస్తోంది టీటీడీ. టికెట్లు తీసుకున్నప్పుడే ఈ బీమా ఆయా భక్తుల పేరున వచ్చేలా ప్రయత్నాలు చేస్తోంది. సర్వదర్శనం టికెట్లు తీసుకున్న వారిని ఏం చేయాలనే ఆలోచన చేస్తోంది.

# అందరికీ పిఎం బీమా చేయించాలి



**కరీంనగర్ :** మహిళా సంఘాల సభ్యులను ఓపెన్ స్కూల్ లో చేర్పించాలి పీఎంజెజెబివై, ఎస్.బి.వై, ఏ.పీ.వై వంటి బ్యాంకు ఖాతాదారుల బీమా పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి అందరికీ బీమా చేయించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బ్యాంకర్లను, జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా అధికారులు, బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతి తక్కువ ప్రీమియంతో రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉన్న పీఎం బీమా యోజన పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. 17 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరకు అర్హత ఉన్న ఈ ప్రీమియం వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే కుటుంబ సభ్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో బ్యాంకర్ల సహకారంతో ఇంటర్ విద్యా శాఖ అధికారులు విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు వంటి వాటిపై అవగాహన కల్పించాలని అన్నారు. వారందరూ పీఎం జేజేబివై బీమా చేసేలా చూడాలన్నారు.ప్రధానమంత్రి సూరజ్ ఘర్ ముక్త్ బిజిలీ యోజన కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లాలో ఒక రెవిన్యూ గ్రామాన్ని సోలార్ మోడల్ విలేజ్ గా ఎంపిక చేయనున్నారని తెలిపారు. ఎంపికైన గ్రామానికి కోటి రూపాయల నిధులు కేటాయించి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఐదువేలకు పైగా జనాభా ఉన్న గ్రామాల్లో ప్రతి ఇంటికి, ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి సోలార్ ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలందరూ పదవ తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్లో చేరేలా ప్రోత్సహించాలని అన్నారు ఎంపీడీవోలు, ఎంపీఓలు ప్రత్యేక చొరవ తీసుకొని వీలైనంత ఎక్కువ మందిని ఓపెన్ స్కూల్లో చేర్పించాలని అన్నారు. అదేవిధంగా ఎక్కువమంది ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేయాలని తెలిపారు.పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం ప్రకారం ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. పది మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్న ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు, పరిశ్రమల్లో తప్పనిసరిగా ఈ కమిటీలను ఏర్పాటు చేసి నివేదిక సమర్పించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి అర్జీదారులందరికీ నోటీసులు జారీ చేసి పరిష్కరించాలని తహసిల్దార్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ పీడిని ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీఓలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి




**జగిత్యాల :** ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని,ఇండ్ల స్థలాలు, పెన్షన్లు ఇవ్వాలని,స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని ఉద్యమకారుల ఫోరం జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శాంతి యుత దీక్షలు చేపట్టారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన ఈ దీక్షా శిబిరాన్ని తెలంగాణ ఉద్యమ జెఎసి నాయకులు చుక్క గంగారెడ్డి, సిరిసిల్ల రాజేందర్ శర్మ లు సందర్శించారు. దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలియ పరచారు. దీక్షా శిబిరంలో కూర్చొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యమకారులకు చేస్తున్న అన్యాయాలను, ఉద్యమ ఆకాంక్షలను ఈ చర్చించారు. దీక్షా శిబిరం ను ఉద్దేశించి చుక్క గంగారెడ్డి, సిరిసిల్ల రాజేందర్ శర్మ లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ కోసం ఉద్యమకారులు, కవులు, కళాకారులు, జర్నలిస్టులు, రచయితలు అహర్నిశలు కృషి చేశారని అన్నారు. ఉద్యమం పేరుతో గద్దె నెక్కిన గత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించలేదన్నారు. ఉద్యమకారులను అండగా ఉంచుకొని గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నేటికీ ఉద్యమ కారులను గుర్తించక పోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉద్యమకారులకు తగిన న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంతగానో పోరాటాలు చేశామని, ఉన్న ఉపాధిని పోగొట్టుకొని, భార్యా పిల్లలను సైతం వదిలి పెట్టి రోడ్లెక్కి ఉద్యమాలు చేయడంతోనే తెలంగాణ సాధ్యం అయిందన్నారు. అలాంటి ఉద్యమకారులకు ఎలాంటి గుర్తింపు గానీ, తగు ప్రభుత్వ సాయం గానీ అందించక పోవడం శోషనీయం అన్నారు. గత ఏడాది చేపట్టిన ప్రజా పాలనలో ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం నేటికీ ఆ ఊసే ఎత్తక పోవడం బాధాకరం అన్నారు. ఉద్యమకారులకు ప్రతి ఒక్కరికి పెన్షన్, ఇంటి స్థలాలు, గుర్తింపు కార్డుకు ఇవ్వాలని, ఆ స్థలాలలో ఇండ్ల నిర్మాణం కూడా ప్రభుత్వమే చేసి ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, నామినేటెడ్ పదవులలో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని కోరారు. వెంటనే ఈ ప్రభుత్వం కూడా స్పందించి ఈ డిమాండ్లతో పాటు తెలంగాణ ఉద్యమ కారుల సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తగిన గుణ పాఠం చెప్పి తీరుతామని పేర్కొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి

**సార్వత్రిక సమ్మె గోడ ప్రతి ఆవిష్కరణ**

**మెడికల్ సేల్స్ రిప్రజెంటివ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.విద్యాసాగర్**



**జగిత్యాల :** జులై 9 దేశ వ్యాప్తంగా చేపట్టబోయే సార్వత్రిక సమ్మె ని పురస్కరించుకొని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ సంఘ భవనంలో సోమవారం రాష్ట్రకార్యదర్శి,జి. విద్యాసాగర్, పి.రాము సమ్మె కు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు,ఈ సందర్భంగా జి.విద్యాసాగర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఫార్మా యాజమాన్యలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తమ డిమాండ్ల గురించి మాట్లాడారు, కేంద్ర ప్రభుత్వం నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేసి,సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976 ను పునరుద్ధరించాలి.సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులకు చట్టబద్ధమైన పని విధానాలని రూపొందించాలని, కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలల్లో మెడికల్ రిప్రజెంటేటివ్స్ ప్రవేశంపై నిషేధాన్ని ఎత్తివేసి, వారి ఉద్యోగ హక్కును పరిరక్షించాలని అన్నారు. నిత్యావసర వస్తువులు, ఔషధాల ధరలు నియంత్రించి, ఔషధాలు, ఔషధ పరికరాలపై జిఎస్టి ని పూర్తిగా తొలగించాలని తెలిపారు. ప్రైవేటీకరణ ఆపి, ప్రభుత్వ రంగ ఔషధ సంస్థలను పునరుద్ధరించి నకిలీ మందుల తయారీదారులపై కఠినమైన శిక్షలు, జైలు శిక్ష విధించాలన్నారు,రిటైర్డ్ సేల్స్ ప్రమోషన్ ఉద్యోగులకు కనీస పెన్షన్ రూపాయలు 9000 గా నిర్ణయించాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వాలకుసేల్స్ ప్రమోషన్ ఉద్యోగులకు కనీస వేతనం రూపాయలు 26,910 గా ప్రకటించాలని అన్నారు. రోజుకు,8 గంటల పని విధానాన్ని అమలు చేయాలి, వీటితోపాటు ఫార్మా యాజమాన్యాలకు సేల్స్ పేరిట చేసే వేధింపులు గాడ్జెట్ల ద్వారా నిఘా, ట్రాకింగ్ చేసి ఉద్యోగుల గోప్యతకు భంగం వాటిల్ల కుండా చాడాలన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.సునీల్,జిల్లా కార్యదర్శి వి.అరవింద్,జిల్లా ఉపాధ్యక్షులు కె.నవీన్ యం.శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు కె. రఘుపాల్ రెడ్డి,టి.శ్యాంసుందర్, కోశాధికారి వై.అజయ్ రావు, సభ్యులు,జి.రవితేజ,జి.సాగర్,బి.సంజీవ్ రావు, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం.



**జగిత్యాల :** విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఎస్.ఐ మన్మధ రావు ,ఏ.ఎస్.ఐ ఖాజా నజముద్దీన్ లను సేవలు స్ఫూర్తివాంతమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ఉద్యోగ విరమణ పొందీని ఇద్దరు పోలీస్ అధికారుల కార్యక్రమంలో ఆ ఇద్దరిని ఎస్పీ శాలువా,పులమ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీ విరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అనంతరం పదవి విరమణ పొందిన ఎస్.ఐ మన్మధ రావు, ఏ.ఎస్.ఐ లు ఖాజా నజీ ముద్దీన్ లను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ సైదులు, ఆర్. ఎస్. ఐ రమేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన కలెక్టర్

**సిద్దిపేట :** ప్రతీ ఒక్క ప్రజావాణి దరఖాస్తును పరిష్కరించి శనివారం లోగా ఆన్లైన్లో పొందుపరచాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హైమద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వివిధ సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు జిల్లా అధికారులతో ఇప్పటివరకు ప్రజావాణి కార్యక్రమాల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం మరియు పెండింగ్ వివరాలు శాఖల వారీగా రివ్యూ చేసి జిల్లాలోని ప్రజలకు ప్రజావాణి కార్యక్రమం పై సదభిప్రాయం కలిగేలా అధికారులు వారి వారి శాఖలకు వచ్చిన ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేసి ఆయా వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ఒకవేళ ఆయా సమస్యలు మీ పరిధిలో లేనట్లయితే ఆ వివరాలను కూడా అర్జీదారుకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. సమీక్షా కు హాజరు కానీ జిల్లా అధికారుల నుండి సంజాయితీ కోరాలని కలెక్టరేట్ ఏవో ను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమానికి 189 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇండ్లు కూల్చివే సహించం

**మేడ్చల్ :** పేదల ఇండ్లు కూల్చితే సహించబోమని మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పేదల బతుకులతో చెలగాటాలు ఆడితే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. జవహర్ నగర్ పోరుబాట శాంపిల్ మాత్రమేనన్న ఎంపీ, తెలంగాణ ప్రభుత్వం పేదలకు అన్యాయం చేయడం ఆపకుంటే యుద్ధానికి పేదల పక్షాన పోరాటానికి నేను సిద్ధమన్నారు. బస్సు యాత్ర, పాద యాత్రలతో పేదలకు నాయకత్వం వహిస్తానని ప్రభుత్వంపై పోరుబాట సాగించి వారికి అండగా ఉంటానని తెలిపారు. బడాబాబుల భారతం పడుతామనుకుంటే హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేదల ఇండ్లు కూల్చడం మానాలని, పేదలు 20 ఇండ్ల క్రితం నుంచి ఇండ్లు, గుడిసెలు నిర్మించుకున్నవారికి పట్టాలు ఇవ్వాలని, రెగ్యులరైజ్ చేయాలని ఈటెల రాజేందర్ డిమాండ్ చేశారు .

## విదురా బ్లడ్ బ్యాంక్ సీజ్

**ఖమ్మం :** నగరంలోని నెహ్రూ నగర్ లో విదురా వాలంటరీ బ్లడ్ బ్యాంక్ లో అక్రమంగా నిల్వ ఉంచిన రెండు వేల బ్లడ్ శాంపిల్స్,ప్లాస్మా ప్లేట్ లెట్స్ ను డీఎం హెచ్వో కళావతి భాయి,సిబ్బంది సోమవారం సీజ్ చేసారు. బ్లడ్ బ్యాంక్ పేరిట అక్రమంగా బ్లడ్ ను విదురా బ్లడ్ బ్యాంక్ సెంటర్ నిర్వాహకులు అమ్ముకుంటున్నారని అధికారులు నిర్ధారించారు.....

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**జగిత్యాల :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి,మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, వివిధ జిల్లా అధికారులు,తహసీల్దర్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై పోలీసు అధికారులు సిబ్బంది తక్షణమే స్పందించాలి

**వనపర్తి :** ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 14 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కి ఫిర్యాదులు అందించారు.ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు.దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## బాధితుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి:



**అదిలాబాద్ :** సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి నేరుగా పోలీసు ముఖ్య అధికారికి తమ సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను విన్న వెంటనే జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి బాధితుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే పోలీసు వ్యవస్థ పై వారికి నమ్మకం మరింత పెరుగుతుందని తెలిపారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 73 ఫిర్యాదులు పోలీసు ముఖ్య కార్యాలయానికి విచ్చేసి ప్రజలు అందించబడిన వెసులుబాటును వినియోగించుకున్నారు. అదేవిధంగా సుదూర ప్రాంతాల వారు జిల్లా ఎస్పీని నేరుగా సంప్రదించలేని వారు 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించాలని లేదా ఫిర్యాదులను వాట్సాప్ ద్వారా తెలియజేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. పోలీసు ముఖ్య అధికారిని సంప్రదించి ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్న జిల్లా ఎస్పీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, వామన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దులు చూపించండి సారు...!

**తుగ్గలి:** తన పొలానికి సరిహద్దులు చూపించండి సారు అంటూ ఓ రైతు ప్రజాదర్బార్ లో తహసీల్దార్ కి వినతి పత్రం అందించిన ఘటన సోమవారం చోటుచేసుకుంది.మండల కేంద్రమైన తుగ్గలి గ్రామంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవి నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పగిడిరాయి కొత్తూరు గ్రామానికి చెందిన పాండురంగారెడ్డి తనకున్న సర్వేనెంబర్ 470/1 లో 6.59 ఎకరాల విస్తీర్ణం ఉందని,ఐతే సరిహద్దు రాళ్ళు లేవని తెలిపారు.

# బిజినెస్

## తగ్గుతున్న బంగారం ధరలు




కొన్ని రోజుల క్రితంతో పోలిస్తే బంగారం ధరలు కాస్త ఊరటనిస్తున్నాయి.. ఇటీవల లక్ష మార్క్ దాటి పరుగులు పెట్టిన పసిడి ధర వెనక్కి తగ్గుతూ వస్తోంది.. ఇరాన్– ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణగడం.. డిమాండ్ తగ్గడంతో అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు క్రమంగా దిగివస్తున్నాయి. పసిడి ప్రియులకు గుడ్ న్యూస్.. కొన్ని రోజుల క్రితంతో పోలిస్తే బంగారం ధరలు కాస్త ఊరటనిస్తున్నాయి.. ఇటీవల లక్ష మార్క్ దాటి పరుగులు పెట్టిన పసిడి ధర వెనక్కి తగ్గుతూ వస్తోంది.. ఇరాన్– ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణగడం.. డిమాండ్ తగ్గడంతో అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు క్రమంగా దిగివస్తున్నాయి. కొన్ని రోజులక్రితం లక్షా రెండు వేలకు పైగా పెరిగిన తులం బంగారం ధర.. ఇప్పుడు 97 వేలకు తగ్గింది.. అంటే దాదాపు రూ.5వేల వరకు ధర తగ్గింది. అయితే.. భవిష్యత్తులో ధరలు మరింత తగ్గే అవకాశం ఉందంటున్నారు బులియన్ మార్కెట్ నిపుణులు.. అయితే.. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. జూన్ 30 2025 సోమవారం ఉదయం పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 97,260 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.89,150 గా ఉంది. 10 గ్రాముల బంగారంపై రూ.160 మేర ధర తగ్గింది. వెండి కిలో ధర రూ. 100 తగ్గి.. రూ.1,07,700లుగా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,260 ఉంటే.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.89,150 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,17,700లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.97,260, 22 క్యారెట్ల ధర రూ.89,150లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,17,700 లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.97,410, 22 క్యారెట్ల ధర రూ.89,300 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,07,700 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.97,260, 22 క్యారెట్ల ధర రూ.89,150 ఉంది. వెండి ధర కిలో రూ.1,07,700 గా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.97,260 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.89,150 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,17,700 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.97,260, 22 క్యారెట్ల ధర రూ.89,150 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,07,700 లుగా ఉంది.

## జీడీపీకి వ్యవసాయం దన్ను

దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముఖగా ఉన్న వ్యవసాయ రంగం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)కి ప్రధాన మద్దతును అందించింది. ఆర్థిక సంవత్సరం 2023–24లో ఈ రంగం 7 శాతం వృద్ధితో రూ.29.49 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తిని నమోదు చేసిందని ప్రభుత్వ గణంకాలు తెలిపాయి. ఇంతక్రితం ఆర్థిక సంవత్సరం 2022–23లో రూ.27.56 లక్షల కోట్ల విలువను నమోదు చేసింది. కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా రిపోర్ట్ ప్రకారం.. వ్యవ సాయం, పశుసంవర్ధకం, ఫిషరీస్, అటవీ రంగాల సమిష్టి ఫలితంగా ఈ వృద్ధి సాధ్యమయ్యింది. విభాగాల వారీగా పరిశీలిస్తే వ్యవసాయ రంగం ఒక్కటే రూ.22.73 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తిని అందించింది. ఇది మొత్తం ఉత్పత్తిలో ప్రధాన భాగం. పశుసంవర్ధక రంగం రూ.4.12 లక్షల కోట్లు, ఫిషరీస్ రంగం రూ.1.62 లక్షల కోట్లు, అటవీ రంగం రూ.1.02 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తిని సమకూర్చాయి. ఈ రంగాలన్నీ కలిసి దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం కీలక పాత్రను మరోసారి నొక్కి చెప్పాయి. మొత్తం జిడిపిలో వ్యవసాయ రంగం వాటా 18 శాతంగా ఉంది. వ్యవసాయాన్ని చిన్న చూపు చూసే కేంద్ర ప్రభుత్వానికి ఈ గణంకాలు కనువిప్పు కావాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ స్థాయిలో వృద్ధి ఉన్నప్పటికీ వ్యవసాయ రంగం ఇంకా అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని నివేదిక సూచించింది. వాతావరణ మార్పులు, అనియత వర్షపాతం, నీటి కొరత, మార్కెట్ ధరలలో హెచ్చు తగ్గులు రైతుల ఆదాయంపై ప్రతికూల ప్రభావం చూపుతు న్నాయి. ఎరువులు, విత్తనాలు, కీటక నాశినులు తదితర ఇన్‌పుట్ ఖర్చులు పెరగడం కూడా రైతులకు ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తోంది.

# రంగంలోకి దిగిన ఐటీ శాఖ.. వీరికి నోటీసులు పంపుతోంది




ఈసారి ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేసే ప్రక్రియలో కొత్త ఫారమ్‌లు, పన్ను పట్టికలో సవరణలు, నియమాలలో ముఖ్యమైన మార్పులు వంటి అనేక ప్రధాన మార్పులు జరిగాయి. 2025–26 అసెస్‌మెంట్ సంవత్సరంలో ఆదాయపు పన్ను రిటర్న్‌ను ఆదాయపు పన్ను శాఖ కఠినంగా దర్యాప్తు చేయబోతోంది. ఆదాయపు పన్ను శాఖ దీనికి సంబంధించి నోటీసు కూడా పంపుతుంది. ఇందులో ఐటీఆర్‌లో నమోదు చేయబడిన ఆదాయం, పన్ను, తగ్గింపు, పెట్టుబడి, పన్ను మినహాయింపులను పరిశీలిస్తారు. ఈసారి ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేసే ప్రక్రియలో కొత్త ఫారమ్‌లు, పన్ను పట్టికలో సవరణలు, నియమాలలో ముఖ్యమైన మార్పులు వంటి అనేక ప్రధాన మార్పులు జరిగాయి. ఇప్పుడు ఆదాయపు పన్ను శాఖ అనేక కేసులలో పూర్తి దర్యాప్తు నిర్వహించబోతోంది. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు 14 జూన్ 2025న జారీ చేసిన కొత్త మార్గదర్శకాలలో దీనిని స్పష్టం చేసింది. ఆదాయపు పన్ను శాఖ మీ ఐటీఆర్‌ను నిశితంగా పరిశీలిస్తుంది. ఈ సమయంలో మీ ఆదాయం, తగ్గింపులు, పెట్టుబడులు, పన్ను మినహాయింపుల గురించిన ప్రతి సమాచారం సరిపోలి ఉండాల్సి ఉంటుంది. పేర్కొన్న షరతులు ఏవైనా వర్తిస్తే 30 జూన్ 2025 నాటికి దర్యాప్తు నోటీసు పంపిస్తుంది ఆదాయపు పన్ను శాఖ. దర్యాప్తు నుండి కేసును మినహాయించడానికి ప్రిన్సిపల్ జ౫ ఆమోదం తప్పనిసరి. చీూజఖీూజజు ప్రక్రియ విదేశీ పన్ను కేసులు, కేంద్ర వర్గాలకు వర్తించదు. ఆదాయపు పన్ను శాఖ క్రిప్టో లావాదేవీలపై సరైన పన్ను చెల్లించని లేదా ఐటీఆర్ షెడ్యూల్ వీడీఏలో క్రిప్టో ట్రాన్సాక్షన్లను నివేదించని పన్ను చెల్లింపుదారులకు పెద్ద ఎత్తున నోటీసులు పంపిస్తోంది ఐటీ శాఖ. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్నుల్లో క్రిప్టో కరెన్సీ ట్రాన్సాక్షన్లను వెల్లడించాలని వివరాలను ఈ–మెయిల్ ద్వారా కోరుతోంది. పన్ను చెల్లింపుదారులు తమ రిటర్నులను సరిదిద్దుకునేందుకు, తగిన పన్నులు చెల్లించేందుకు మరో అవకాశం ఇస్తోంది. చాలా మంది పన్ను చెల్లింపుదారులు క్రిప్టో ఆదాయాన్ని తక్కువగా చూపడం లేదా అసలు చూపకపోవడం వంటివి చేసినట్లు గుర్తించిన క్రమంలో ఈ నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలుస్తోంది. క్రిప్టో ఎక్స్ఛేంజ్‌ల నుంచి సేకరించిన డేటా ఆధారంగా ఆదాయపు పన్ను శాఖ ఈ చర్యలు తీసుకుంటోంది. ఐటీఆర్‌లో వెల్లడించని విషయాలను గుర్తించి వారికి నోటీసులు పంపుతోంది. దీనికి సరైన సమాధానం లేకుంటే పెనాల్టీ, కేసులలో ఇరుక్కునే అవకాశాలు ఉన్నాయంటున్నారు ఆర్థిక నిపుణులు.

# నష్టాలతో ప్రారంభం.. టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే




మొదట ఫ్లాట్‌గా మొదలైన సూచీలు ఆ తర్వాత నష్టాల బాటపట్టాయి. ఆసియా–పసిఫిక్ ప్రధాన మార్కెట్లు అన్నీ సానుకూలంగానే కదలాడుతున్నాయి. దేశీయ సూచీల నష్టాలకు లాభాల స్వీకరణ మాత్రమే కారణంగా కనిపిస్తోంది. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. వరుసగా మూడ్రోజులు లాభాలు ఆర్జించిన దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారాన్ని నష్టాలతో ప్రారంభించాయి. దేశీయ సూచీలు తొమ్మిది నెలల గరిష్టానికి చేరడంతో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగారు. మొదట ఫ్లాట్‌గా మొదలైన సూచీలు ఆ తర్వాత నష్టాల బాట పట్టాయి. ఆసియా–పసిఫిక్ ప్రధాన మార్కెట్లు అన్నీ సానుకూలంగానే కదలాడుతున్నాయి. దేశీయ సూచీల నష్టాలకు లాభాల స్వీకరణ మాత్రమే కారణంగా కనిపిస్తోంది. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. గత శుక్రవారం ముగింపు (84, 058)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత వెంటనే నష్టాల్లోకి కూరుకుపోయింది. టెక్, టెలికామ్ రంగాలు ప్రధానంగా నష్టాల్లో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఉదయం 10 గంటల సమయంలో సెన్సెక్స్ 221 పాయింట్ల నష్టంతో 83, 837 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 58 పాయింట్ల లాభంతో 25, 578 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో బ్యాంక్ ఆఫ్ బరోడా, హిందుస్థాన్ కాపర్, కెనరా బ్యాంక్, అరబిందో ఫార్మా, ఫెడరల్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. మహానగర్ గ్యాస్, హీరో మోటోకార్ప్, రెడ్డీస్ ల్యాబ్స్, పేజ్ ఇండస్ట్రీస్, ఎస్బీఐ కార్డు షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 104 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 20 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.47గా ఉంది.

# స్పోర్ట్స్

## నిరాశపరిచిన ఆయుశ్ మాత్రే.. మరోసారి విధ్వంసం సృష్టించిన వైభవ్ సూర్యవంశీ



14 ఏళ్ల భారత యువ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ ఇంగ్లండ్ గడ్డపై మరోసారి రెచ్చిపోయాడు. ఇంగ్లండ్ అండర్ 19 జట్టుతో ఇవాళ (జూన్ 30) జరుగుతున్న మ్యాచ్‌లో మరో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. తొలి వన్డేలో 19 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 48 పరుగులు చేసిన వైభవ్.. రెండో వన్డేలో 34 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 45 పరుగులు చేసి ఔటయ్యాడు. వైభవ్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో అర్థమైన హాఫ్ సెంచరీలను మిస్ చేసుకున్నాడు. మరోవైపు వైభవ్‌తో పాటు ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన మరో ఐపీఎల్ సంచలన ఆయుశ్ మాత్రే ఈ మ్యాచ్‌లో నిరాశపరిచాడు. మాత్రే తానెదుర్కొన్న తొలి బంతికే డకౌటయ్యాడు (గోల్డెన్ డక్). మాత్రే వైభవ్ తరహాలో కాకపోయినా తొలి వన్డేలో పర్వాలేదనిపించాడు. ఆ మ్యాచ్‌లో అతను 30 బంతులు ఎదుర్కొని 4 ఫోర్ల సాయంతో 21 పరుగులు చేశాడు. రెండో వన్డే విషయానికొస్తే.. ఇంగ్లండ్ టాస్ గెలిచి భారత్‌ను తొలుత బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. 40 ఓవర్లు ముగిసే సమయానికి భారత్ 5 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తుంది. ఆయుశ్ మాత్రే (0), వైభవ్ సూర్యవంశీ (45), విహాన్ మల్హోత్రా (49), చవ్డా (22), అభిగ్యాన్ కుందు (32) ఔట్ కాగా.. రాహుల్ కుమార్ (25), కనిష్క్ చౌహాన్ (19) క్రీజ్‌లో ఉన్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో జాక్ హెూమ్, అలెక్స్ గ్రీన్ తలో 2 వికెట్లు పడగొట్టగా.. ఫ్రెంచ్ ఓ వికెట్ తీశాడు. కాగా, భారత అండర్–19 జట్టు 5 వన్డేలు, 2 టెస్ట్ మ్యాచ్‌ల కోసం ఇంగ్లండ్‌లో పర్యటిస్తుంది. నాటింగ్హమ్ వేదికగా ప్రస్తుతం రెండో వన్డే జరుగుతుండగా.. హెూవ్‌లో జరిగిన తొలి వన్డేలో భారత్ ఇంగ్లండ్‌పై 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 42.2 ఓవర్లలో 174 పరుగులకే కుప్పకూలగా.. భారత్ కేవలం 24 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఈ పర్యటనలో భారత జట్టుకు ఆయుశ్ మాత్రే సారథ్యం వహిస్తున్నాడు.

## కెప్టెన్ కూల్.. ట్రేడ్‌మార్క్ ట్యాగ్ కోసం దరఖాస్తు చేసుకున్న ధోనీ



**ముంబై :** టీమిండియా మాజీ కెప్టెన్, క్రికెటర్ ఎంఎస్ ధోనీని.. మిస్టర్ కూల్ అని సంబోధిస్తున్న విషయం తెలిసిందే. మైదానంలో ఉన్న సమయంలో అతన్ని కెప్టెన్ కూల్‌గా కూడా పిలిచేవాళ్లు. అయితే ఇప్పుడు కెప్టెన్ కూల్ అన్న ట్యాగ్ ట్రేడ్‌మార్క్ కోసం ధోనీ దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ పదాన్ని తానే వాడుకునే రీతిలో అతను ట్రేడ్ మార్క్ రిజిస్ట్రీ పోర్టల్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. ఉత్కంఠ రేపే మ్యాచ్‌లోనూ ధోనీ చాలా కూల్‌గా కెప్టెన్సీ బాధ్యతలు నిర్వర్తించేవాడు. అతని సారధ్య బాధ్యతలు చూసిన క్రికెటర్లు, అభిమానులు అతన్ని మిస్టర్ కూల్ అని, కెప్టెన్ కూల్ అని పిలిచేవాళ్లు. ఇప్పుడు ఆ పదాన్నే తన సొంతం చేసుకోవాలని ట్రేడ్ మార్క్ రిజిస్ట్రీకి ధోనీ దరఖాస్తు పెట్టుకున్నాడు. ట్రేడ్ మార్క్ పోర్టల్ ఆ దరఖాస్తును అంగీకరించినట్లు తెలుస్తోంది. జూన్ 1వ తేదీన ట్రేడ్‌మార్క్ పోర్టల్‌లో దీన్ని పబ్లిష్ చేశారు. జూన్ 5వ తేదీన దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. స్పోర్ట్స్ ట్రైనింగ్, స్పోర్ట్స్ ఫెలిసిటీస్, స్పోర్ట్స్ కోచింగ్, సర్వీసెస్ క్యాటగిరీల్లో కెప్టెన్ కూల్ ట్రేడ్‌మార్క్‌ను వాడనున్నారు. ట్రేడ్‌మార్క్ కోసం దరఖాస్తు చేసుకున్న అంశంపై అధికారికంగా ధోనీ స్పందించలేదు. అయితే ఇదే ట్యాగ్ కోసం ప్రభ స్కిల్ స్పోర్ట్స్ అనే మరో కంపెనీ కూడా దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. కానీ అప్లికేషన్ స్టేటస్ మాత్రం రెక్టిఫికేషన్ స్టేజ్‌లో ఉన్నట్లు చూపిస్తున్నది. ధోనీకి ఇటీవల అరుదైన గౌరవం దక్కింది. 2025 ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కింది. మరో ఏడుగురు క్రికెటర్లు కూడా ఆ జాబితాలో ఉన్నారు. ధోనీ క్రికెట్ కెరీర్‌ను కూడా ఐసీసీ ప్రశంసించింది. వత్తిడిలోనూ ప్రశాంతంగా తన నైపుణ్యంతో మ్యాచ్‌ను ముగించేవాడని, షార్ట్ ఫార్మాట్‌లోనూ అతను ఎన్నో ఇన్నోవేటివ్ స్ట్రోక్స్ ఆడినట్లు ఐసీసీ పేర్కొన్నది. గ్రేటెస్ట్ ఫినీషర్లలో ధోనీ ఒకరని, అద్భుత సారధి, వికెట్ కీపర్ అని ఐసీసీ తన స్టేట్మెంట్‌లో తెలిపింది.

## దుబాయ్ వేదికగా 'వరల్డ్ సూపర్ కబడ్డీ లీగ్'.. ఫిబ్రవరిలో తొలి సీజన్..!



ఐపీఎల్ రాకతో పొట్టి క్రికెట్ దశ మారినట్టే అన్ని ఆటల రూపరేఖలు కూడా మరిపోతున్నాయి. ఇంతకుముందు మట్టికోర్టు ఆటగా పేరొందిన కబడ్డీకి ప్రో –కబడ్డీ లీగ్‌తో ప్రపంచవ్యాప్తంగా ఎనలేని గుర్తింపు సాధ్యమైంది. పీకేఎల్ తరహాలోనే మరో లీగ్ ఫ్యాన్స్‌ను అలరించనుంది. అయితే.. భారత గడ్డపై కాకుండా విదేశీ నేలపై ఈ లీగ్ జరగనుంది. వరల్డ్ సూపర్ కబడ్డీ లీగ్ తొలి సీజన్ దుబాయ్ వేదికగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. మొత్తం 30 జట్లు పాల్గొనే ఈ టోర్నీ వచ్చే ఏడాది ఫిబ్రవరి – మార్చి మధ్యలో జరుగనుందని సమాచారం. పీకేఎల్ విజయవంతం కావడంతో వరల్డ్ సూపర్ కబడ్డీ లీగ్ కూడా హిట్ అవుతుందని నిర్వాహకులు భావిస్తున్నారు. ఇందుకు అంతర్జాతీయ కబడ్డీ సమాఖ్య కూడా పచ్చజెండా ఊపింది. దాంతో, ఎనిమిది ఫ్రాంచైజీ జట్లతో ఈ లీగ్‌ను జరపాలనే ఆలోచనతో ఉన్నారు ఆర్గనైజర్స్. 'కబడ్డీకి ప్రేక్షకాదరణ చాలా ఎక్కువ. అందుకే ఈ ఆటను భారత్‌లోనే కాకుండా విశ్వమంతా వ్యాప్తి చేయాలనుకుంటున్నాం. అందుకే.. వరల్డ్ సూపర్ కబడ్డీ లీగ్‌ను నిర్వహించాలనుకుంటున్నాం. ఈ లీగ్‌లో వరల్డ్ స్టేజిపై కబడ్డీ అనే మా లక్ష్యం నెరవేరుతుంది. ఈ టోర్నీతో ప్రతిభావంతులను వెలుగులోకి తేవడంతో పాటు ఈ ఆటకు ఒలింపిక్ గుర్తింపు కూడా తీసుకురావాలని భావిస్తున్నాం. ఎనిమిది జట్లతో జరుగబోయే తొలి ఎడిషన్ వేలంలో ఆటగాళ్లను కొనేందుకు రూ.48 కోట్ల పరిమితి విధించాలని అనుకుంటున్నాం' అని ఎస్‌జే అప్‌లిఫ్ట్ కబడ్డీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ సంభవ్ జైన్ వెల్లడించాడు. డబ్ల్యూఎస్కేఎల్ ప్రతిపాదనకు పలు దేశాలు మద్దతు తెలుపుతున్నాయి. కబడ్డీని ఎంతో ఇష్టపడే దక్షిణ కొరియా, ఇరాన్, థాయ్‌లాండ్, పాకిస్థాన్, మలేషియా, జపాన్, కెనడాలతో పాటు అమెరికా సైతం కొత్త లీగ్ తొలి సీజన్ కోసం ఎదురుచూస్తున్నాయి.



## ‘కన్నప్ప’ విషయంలో ఇలా జరగడం బాధేస్తుంది

మంచు విష్ణు నటించిన కన్నప్ప సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ పెరుగుతున్నాయి. ముఖ్యంగా హిందీ వర్షన్‌లో 80 శాతం సీట్లు ఫిల్ అవుతున్నాయి. ఆపై తమిళనాడులో కూడా మంచి టాక్‌తో రన్ అవుతుంది. తెలుగులో కూడా మ్యాట్నీ, సాయంత్రం షోలు హౌస్‌ఫుల్ అయిపోతున్నాయి. అయితే, తాజాగా మంచు విష్ణు తాజాగా సోషల్‌మీడియాలో విజ్ఞప్తి చేస్తూ పోస్ట్ పెట్టారు. కన్నప్ప చిత్రం పైరసీకి గురవుతుందంటూ విష్ణు ఆవేదన చెందారు. ఎంతో కష్టపడి సినిమాను నిర్మించామని, ఎవరూ పైరసీని ప్రోత్సహించొద్దంటూ విజ్ఞప్తి చేశారు. కన్నప్ప సినిమా పైరసీకి గురైందని నటుడు మంచు విష్ణు తన ఎక్స్ పేజీలో పోస్ట్ చేశారు. ఇప్పటికే సుమారు 30వేలకు పైగానే అనధికారిక పైరసీ లింక్‌లను తమ టీమ్ తొలగించిందని ఆయన పేర్కొన్నారు. పైరసీ అంటే మరొకరి శ్రమను దోచుకోవడమే.. ఇలాంటి చర్య దొంగతనంతో సమానం అవుతుందన్నారు. ఈ విషయంలో చాలా బాధగా ఉందని విష్ణు ఆవేదన చెందారు. ‘ మన ఇంట్లో పిల్లలకు మనం దొంగతనం చేయమని మనం నేర్పించం. ఇలా ఒక సినిమాను పైరసీలో చూడడం కూడా దొంగతనంతో సమానమే అవుతుంది. దయచేసి ఇలాంటి వాటిని అరికట్టండి. మా ‘కన్నప్ప’ సినిమాను ఆదరించండి.’ అంటూ విష్ణు కోరారు. కన్నప్ప సినిమా మూడురోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 58 కోట్లు సాధించినట్లు తెలుస్తోంది. ఫస్ట్ షో డివైడ్ టాక్ వచ్చినప్పటికీ ఈ మూవీలో ప్రభాస్ పాత్రతో పాటు మంచు విష్ణు నటన అద్భుతంగా ఉందంటూ టాక్ బయటకు రావడంతో టికెట్లు బాగానే తెగుతున్నాయి. బుక్‌మైషోలో ప్రతిరోజు సుమారు ఒక లక్షకు పైగానే టికెట్లు సేల్ అవుతున్నాయి.




## మరో ఇంట్రెస్టింగ్ మూవీతో వస్తున్న అల్లరి నరేష్.. ఫస్ట్ లుక్ అదుర్స్

టాలీవుడ్‌లో మంచి టాలెంట్ ఉన్న ఆర్టిస్ట్‌లో అల్లరి నరేష్ కూడా ఒకరు. నటన పరంగా ప్రాణం పెట్టి ప్రేక్షకులకి మంచి వినోదం పంచేందుకు ఎంతో ప్రయత్నిస్తుంటారు. తన నటనతో ఎంత నవ్వించగలడో అంతే రీతిలో ఏడిపించగలడు ఈ అల్లరోడు. ఒకప్పుడు కామెడీ సినిమాలే చేసిన అల్లరి నరేష్ ఇప్పుడు జానర్ మార్చి సాలిడ్ కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తున్నాడు. ఇప్పుడు అల్లరి నరేష్ తన 63వ సినిమాతో బిజీగా ఉండగా, ఈ మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్ . అల్లరి నరేష్ తన కెరీర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ను విభిన్న కథలతో విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నాడు. నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఆయన మెహర్ తేజ్ దర్శకత్వంలో ఓ నూతన చిత్రంలో నటిస్తున్నారు. ఇది అల్లరి నరేష్ కెరీర్‌లో 63వ చిత్రంగా రూపుదిద్దుకుంటోంది. ఈ రోజు అల్లరి నరేష్ పుట్టిన రోజు సందర్భంగా, సినిమా యూనిట్ టైటిల్ మరియు ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేసింది. ఈ సినిమాకు ‘ఆల్కహాల్’ అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ పోస్టర్‌లో నరేష్ ఆల్కహాలిజం లో మునిగిపోయినట్టుగా కనిపిస్తున్నారు. ఇది ఒక భ్రమ, వాస్తవికత మధ్య నడిచే కథ అని అర్థమవుతోంది. ఈ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ మరియు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రుహాని శర్మ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుండగా, గిబ్రాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. వివిధ భావోద్వేగాలతో నిండి ఉండే ఈ సినిమా, అల్లరి నరేష్‌కి మరో హిట్‌గా నిలవనుందని సినీ వర్గాలు ఆశిస్తున్నారు. ఇక ఈ రోజు అల్లరి నరేష్ బర్త్ డే కాగా, ఆయనకి సోషల్ మీడియాలో అభిమానుల నుండే కాక సినీ ప్రముఖుల నుండి కూడా పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

## ‘కుబేర’ క్లైమాక్స్ విమర్శలపై కమ్ముల




ధనుష్, అక్కినేని నాగార్జున ప్రధాన పాత్రల్లో విలక్షణ దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన ‘కుబేర’ తెలుగులో మంచి ఫలితాన్నందుకుంది. రిలీజ్ ముంగిట పెద్దగా హైప్ లేకపోయినా.. తొలి రోజు చాలా మంచి టాక్ రావడంతో సినిమా పుంజుకుంది. తొలి వీకెండ్లో భారీ వసూళ్లు సాధించిన ఈ చిత్రం.. ఆ తర్వాత కూడా డీసెంట్ రన్‌తో కొనసాగుతోంది. రెండో వీకెండ్లో కూడా ఈ చిత్రానికి తెలుగులో మంచి వసూళ్లే వచ్చాయి. ఐతే ఇటు విమర్శకులు, అటు ప్రేక్షకులు ఈ సినిమా గురించి చాలా వరకు పాజిటివ్‌గానే మాట్లాడారు కానీ.. సెకండాఫ్, క్లైమాక్స్ విషయంలో మాత్రం కొంతమేర విమర్శలు తప్పలేదు. సినిమా నిడివి ఎక్కువైందని.. ఒక డిఫరెంట్ క్లైమాక్స్ ఆశిస్తే, హీరో చేతిలో విలన్ చావడం అనే రొటీన్ క్లైమాక్స్‌తో కమ్ముల నిరాశపరిచాడనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ విమర్శలపై శేఖర్ కమ్ముల ఓ ఇంటర్వ్యూలో స్పందించాడు. ‘కుబేర’ క్లైమాక్స్ గురించి చాలా ఆలోచించాకే.. ఇప్పుడు సినిమాలో ఉన్నది ఖరారు చేశామని కమ్ముల తెలిపాడు. విలన్ చాలా పవర్ ఫుల్ వ్యక్తి అని.. అతడికి వ్యతిరేకంగా సాక్ష్యాలు సేకరించి జైలుకు పంపించినా.. తనకున్న పవర్‌తో ఈ సిస్టంను మేనేజ్ చేసి అతను బయటికి వచ్చేస్తాడని.. ఆ స్థాయి వ్యక్తిని ఒక బిచ్చగాడు ఏమీ చేయలేడని కమ్ముల అభిప్రాయపడ్డాడు. అందుకే దేవా చేతిలో అతను చనిపోవడమే కరెక్ట్ అనిపించిందని చెప్పాడు.




## కిరణ్ అబ్బవరం మూవీ ఫస్ట్ లుక్ విడుదల..

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్‌లో వైవిధ్యమైన చిత్రాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా చిత్రాలు చేస్తున్నారు. ఇక ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం %ఖ−=ూవీూ%. ఈ చిత్రానికి జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. యుక్తి తర్జా కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాను హాస్య మూవీస్ మరియు రుద్రాంశ్ సెల్యులోయిడ్స్ బ్యానర్లపై రాజేష్ దండ మరియు శివ బొమ్మక్ నిర్మిస్తున్నారు. ఈ రోజు చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో కిరణ్ అబ్బవరం మాస్ అవతారంలో మెరిసాడు. చేతులతో లుంగీ పట్టుకుని స్టైల్‌గా ముందుకు నడుస్తున్న విధానం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఆయన వెనుక భాగంలో ఫైర్ ఎఫెక్ట్‌లతో తయారైన హార్ట్ షేప్ బాటిల్స్ డెకరేషన్ బాగుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే కొన్ని వర్గాలు ఈ పోస్టర్ డిజైన్‌ను ప్రభాస్ నటించిన ‘రాజాసాబ్’ మూవీ పోస్టర్‌కు పోలికలు ఉన్నాయని అంటున్నారు. ఈ విషయం పై యూనిట్ ఇంకా స్పందించలేదు. ఇక ఈ సినిమాకు చేతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. కిరణ్ అబ్బవరం %−% చేతన్ భరద్వాజ్ కలయికలో ఇది మూడో చిత్రం.



## మాటిస్తున్నా.. కింగ్‌డమ్‌దే గెలుపు అంటూనే రిలీజ్ వాయిదా

విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ కింగ్‌డమ్. జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో లేటెస్ట్ సెన్సేషన్ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీ రెండు భాగాలుగా రానుంది. మొదటి భాగాన్ని మార్చి 28న రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ సినిమా పూర్తి కాకపోవడంతో మే 30కి వాయిదా వేశారు. అప్పటికీ కింగ్‌డమ్‌కు మెరుగులు దిద్దడం కంప్లీట్ కానందున జూలై 4న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. సరిగ్గా ఇదే రోజు నితిన్ తమ్ముడు చిత్రం విడుదలవుతోంది. అయితే కింగ్‌డమ్ వాయిదా పడటం ఖాయం అంటూ కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. చివరకు అదే నిజమైంది. కింగ్‌డమ్ వాయిదా వేస్తున్నట్లు నిర్మాత నాగవంశీ ట్వీట్ చేశాడు. నేను ఏం పోస్ట్ చేసినా కింగ్‌డమ్ సినిమా గురించి తిట్లు వస్తూనే ఉంటాయని నాకు తెలుసు. మీకు వెండితెరపై ఒక అద్భుతమైన అనుభూతిని అందించేందుకు మా టీమ్ ఎంతగానో కృషి చేస్తోంది. మీకు మాటిస్తున్నా.. కింగ్‌డమ్ చూశాక మీకు కలిగే అనుభూతిని మాటల్లో చెప్పలేనంత గొప్పగా ఉంటుంది. నేను ఎంతో నమ్మితే కానీ ఇలా మాట్లాడనని మీకు తెలుసు. ఎందుకంటే ఏమాత్రం తేడా వచ్చినా మీ క్రియేటివిటీ అంతా నాపై చూపిస్తారు. నేను సినిమా చూసి చెప్తున్నా.. కింగ్‌డమ్‌దే గెలుపు. త్వరలోనే అదిరిపోయే రిలీజ్ డేట్ టీజర్, సాంగ్ అనౌన్స్‌మెంట్‌తో కలుద్దాం అన్నాడు. దీంతో కింగ్‌డమ్ వాయిదా కన్‌ఫార్మ్ అయిపోయింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.